VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం A 193

భాషా ప్రాతిపదికపై పశ్చిమ పాకిస్తాన్ విభజన

జరగకపోతే ఘర్షణ తప్పదని గఫార్‌ఖాన్ హెచ్చరిక

లాహోరు, మార్చి 11

పశ్చిమ పాకిస్తాన్‌ను భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా ప్రభుత్వం విభజించకపోతే, ప్రభుత్వంతో ఘర్షణపడకతప్పదని నాయకుడు అవామీ పార్టీ నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ తెలియజేశారు

విశాలాంధ్ర

705915

సంపుటి 6 * విజయవాడ బుధవారం ఫాల్గుణం 21-1879 [మార్చి 12-1958] * సంచిక 340

మునిసిపల్ కార్మికుల హక్కుల పత్రం

చేయ ప్రతిపాదనలు చేస్తున్నదని మంత్రి వెల్లడి

గుంటూరు, మార్చి 11

రాష్ట్రంలోని మునిసిపల్ కార్మికుల హక్కుల పత్రాన్నొకటి దానిని ప్రభుత్వం తయారు చేస్తున్నదని కేరళ కార్మిక మంత్రి శ్రీ టి. వి. థామస్ ప్రకటించారు

పదేళ్లుగా దేశమంతా చర్చిస్తున్న సమస్యపై ఇంకా ఆలోచనలా?

భూసంస్కరణలను గురించి శాసనసభలో ప్రతిపక్ష సభ్యుల సూటి ప్రశ్న

ఇండోనేషియాలో అమెరికా జోక్యం

మానుకోవాలి, లేదా ఫలితాలకు బాధ్యత వహించాలని అమెరికాకు చైనా హెచ్చరిక

హాంకాంగ్, మార్చి 10

"ఇండోనేషియా ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యాన్ని అమెరికా ప్రభుత్వం వెంటనే మానుకోవాలి. లేదా, దానివల్ల కలిగే ఫలితాలన్నిటికీ పూర్తి బాధ్యత వహించాలి" అని చైనా ప్రభుత్వం నేడొక హెచ్చరికను ప్రకటించింది.

ప్రభుత్వం చేసిన ఈ హెచ్చరికను నవచైనా వార్తాసంస్థ నేడు ప్రచురించింది. రేపటిమండి ఫిలిప్పీన్స్ రాజధాని మనిలాలో ప్రారంభం కానున్న ఆగ్నేయాసియా సైనిక కూటమి మంత్రి మండలి సమావేశంలో ఇండోనేషియా వ్యవహారాలు కూడ చర్చకు వస్తాయని మొన్న వెలువడిన వార్తను దృష్టిలో పెట్టుకొనే చైనా ప్రభుత్వం ఈ హెచ్చరిక చేసిందని అనుకుంటున్నారు.

ఈ ప్రకటనలో ఇంకా ఇలా ఉంది:

"ఇండోనేషియా ఆంతరంగిక పరిస్థితుల్లో ఇంకా ఎక్కువదేశాలు జోక్యం కలిగించుకొనేలా ప్రేరేపించడానికి ప్రస్తుత ఆగ్నేయాసియా కూటమి సమావేశంలో అమెరికా ప్రయత్నించబోతూంది.

"శాంతిని అభిలషించే దేశాలూ, తమతమ సార్వభౌమాధికారాలను పరమ పవిత్రంగా భావించే ప్రజలందరూ ఈ విషయాన్ని శ్రద్ధగా గమనించవలసి ఉంది."

ఇండోనేషియా ఆంతరంగిక వ్యవహారాల్లో చాలా మొరటుగా జోక్యం కలిగించుకుంటూ అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ ప్రకటనలు చేస్తున్నారని ఈ ప్రకటనలో ఖండించారు

ఇండోనేషియా తిరుగుబాటుదారులకు సింగపూరు, మనిలా నగరాలు ప్రధాన సప్లయి కేంద్రాలుగా పనిచేస్తున్నాయని యీ ప్రకటనలో పేర్కొన్నారు

"విదేశీయుల జోక్యంనుండి తమ స్వాతంత్ర్యాన్నీ, సార్వభౌమాధికారాలనూ కాపాడుకోడానికి ఇండోనేషియా ప్రజలు న్యాయమైన పోరాటం సాగిస్తున్నారు ఈపోరాటంలో ఇండోనేషియా కేంద్రప్రభుత్వానికీ, ప్రజలకూ చైనా సంపూర్ణ సహకారం ఉంటుంది" అని ఈ ప్రకటనలో చైనా ప్రభుత్వం వాగ్దానం చేసింది.

"ఆగ్నేయాసియా కూటమిలోని ఆసియా దేశాలు బాండుంగ్ సమావేశంలో పొద్దన్నప్పుడు కొన్ని బాధ్యతలను స్వీకరించాయి. ఆ దేశాలిప్పుడు అమెరికా అడుగుజాడల్లో నడవడానికి నిరాకరించి బాండుంగ్ బాధ్యతలను మన్నించాలి" అని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆసియాలోనూ, పసిఫిక్ మండలంలోనూ తన అణ్వాయుధ, రాకెట్ స్థావరాలను ఇంకా విస్తరించేసుకోడానికి అమెరికా ప్రయత్నిస్తున్నదని ఈ ప్రకటనలో వెల్లడిచేశారు.

ఈ స్థావరాలను తమ తమ భూభాగాల్లో ఏర్పరచుకోడానికి అవకాశం ఇచ్చే దేశాలన్నిటికీ కూడా అవి ఇంతింతనరాని అనర్థం తెచ్చిపెట్టగలవని హెచ్చరించారు

ఆసియాలో ఒక అణ్వాయుధ రహిత శాంతి మండలాన్ని ఏర్పరచాలనీ, ఆసియా దేశాలు సామూహిక శాంతి సంధిని చేసుకోవాలనీ చైనా ప్రభుత్వం కూడా తన ప్రకటనలో ప్రతిపాదించింది.

సోవియట్ ప్రభుత్వం మొన్న ఇదే ప్రతిపాదనను చేసిన విషయం పాఠకులకు విదితమే.

కేరళ మహాకవి వల్లథోల్ ఆరోగ్యం

ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ పరామర్శ

ఎర్నాకుళం, మార్చి 10

కేరళ ముఖ్యమంత్రి శ్రీ శంకరన్ నంబూద్రిపాద్, ఆర్థికమంత్రి శ్రీ అచ్యుతమీనన్‌గార్లు నేడు ఇక్కడికి వచ్చి కేరళ మహాకవి వల్లథోల్‌ను సందర్శించి ఆయన ఆరోగ్యాన్ని గురించి పరామర్శించారు.

శ్రీ వల్లథోల్ కడుపునొప్పి లివర్‌కు సంబంధించిన జబ్బుతో కొద్దికాలంగా బాధపడుతున్నారు. డాక్టర్ల సలహామేరకు ఆయన పూర్తిగా విశ్రాంతి తీసుకొంటున్నారు

మహాకవి ఆరోగ్యం విషయమై శ్రద్ధతీసుకోవడానికిగాను డాక్టర్లతో కూడిన ఒక కమిటీ నియమించబడింది

మహాకవి వల్లథోల్ ఆరోగ్య పరిస్థితిని గురించి తనకు వివరాలు తెలుపవలసిందిగా ప్రధాని నెహ్రూ ముఖ్యమంత్రి నంబూద్రిపాద్‌కు వ్రాశారు

కేరళ ప్రదేశ్ కాంగ్రెసుఅధ్యక్షుడు, కార్యదర్శులు కూడా నేడువచ్చి మహాకవిని పరామర్శించి వెళ్ళారు.

ప్రసంగించిన కాంగ్రెసు సభ్యులలో అధికసంఖ్యాకుల వ్యతిరేకత

రెవెన్యూ పద్దుపై చర్చ పరిసమాప్తి

('విశాలాంధ్ర' విలేఖరి)

హైద్రాబాద్, మార్చి 11

రెవెన్యూపద్దుపై నిన్న, నేడూ మొత్తం ఆరుగంటల సేపు శాసనసభలో చర్చ జరిగింది. చర్చలో భూసంస్కరణలు ప్రధానస్థానం ఆక్రమించింది. పదేళ్ళుగా దేశవ్యాప్తంగా చర్చలు సాగుతున్న ఈ సమస్యను గురించి సభవారింకా సలహాలివ్వాలని రెవెన్యూమంత్రి కోరినందుకు ప్రతిపక్షాలవారు ఆయనను తీవ్రంగా విమర్శించారు.

పాలకపార్టీలో ప్రధానమైన భాగం – సంజీవరెడ్డిగారి అనుచరులతోసహా–భూసంస్కరణలను ప్రతిఘటిస్తూ ప్రసంగించారు.

రెవెన్యూపద్దుపై నేడుఆంధ్రశాసనసభలో తిరిగి చర్చ కొనసాగినప్పుడు శ్రీ ఎల్లాప్రగడ సీతాకుమారి (కాం) ప్రసంగిస్తూ, నిజామాబాదులోని రైతులకు న్యాయం చేకూర్చాలని వాదించారు. జిల్లా అధికారులు పన్నులు వసూలు చేయడంలో ఎంత శ్రద్ధ చూపుతారో ప్రజాసేవలోకూడా అంతేశ్రద్ధ చూపాలన్నారు.

తెలంగాణా అభివృద్ధికి కనీసం ఒక సంవత్సరం ప్రణాళికైనా ప్రభుత్వం తయారు చేయాలన్నారు.

శ్రీమతి కనకరత్నమ్మ (కాం) రెవెన్యూశాఖ గుమాస్తాల్లోవున్న అవినీతిని తొలగించి పరిపాలనను బందోబస్తుచేస్తేతప్ప కాంగ్రెసుకు మరి అధికారావకాశాలు మిగలవని హెచ్చరించారు.

క్రింది వుద్యోగులు పైనుంచివచ్చిన ఉత్తర్వులను అమలు జరపరు అమలు జరిపారా హద్దులు దాటుతారు. ఇది ధనవంతుల ప్రభుత్వం కాని పేదల ప్రభుత్వం కాదురా అని గ్రామస్థులు చెప్పుకోవడం సర్వసాధారణం అని ఆమె అన్నారు

శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్ (పి డి ఎఫ్. – కమ్యూనిస్టు) ప్రభుత్వానికి భూసంస్కరణలు తేవాలనే వుద్దేశ్యం నిజంగా వుందా అని ప్రశ్నించారు. ప్రస్తుత సంస్కరణలను అమలుజరుపుతున్న తీరును చూస్తే అవెంత లోపభూయిష్టమైనవో ముక్కుందు చేయబోయే చట్టాలలో ఆలోపాలను ఎలా తొలగించాలో దోతకమవుతుందన్నారు

రాష్ట్రంలోచేదఖలీలు జరుగుతూంటే కొనసాగుతున్నాయనీ, చట్టంద్వారా వారికిరక్షణ దొరకడంలేదనీచెప్పారు. తెలంగాణాలో 1955 నాటికి నూటికి 50 మందిని చేదఖల్ చేశారన్నారు. కౌలుదారుల్ట్రంవల్ల ఆంధ్ర రైతులకు నష్టం వాటిల్లిందన్నారు

చేదఖల్ అనయివారికి తిరిగి భూమి ఇచ్చేదీ లేనిదీ మంత్రిగారు నిన్న తమ ప్రసంగంలో ఎక్కడా పేర్కొనలేదన్నారు.

ఖమ్మంజిల్లాలోనూ, వరంగలుజిల్లా పలుగు తాలూకాలోనూ 60 వేల ఎకరాల్లో రైతులకు యూనిమాన్యం కల్పించాలని లక్ష్యం పెట్టుకొన్నారే కాని, ఆచట్టంలో లోపాలమూలంగా కొన్ని వందల ఎకరాలకన్నా ఎక్కువ భూమికి పట్టాలివ్వలేదన్నారు.

భూస్వాములకు కావలసినంత వ్యవధి ఇచ్చినమీదట భూమికి గరిష్ట పరిమితి పెట్టడానికి యోచిస్తున్నారన్నారు.

ఆయనింకా యిలా అన్నారు ప్రభుత్వం విశాలాంధ్ర భూసంస్కరణలు తేవాలని యోచన చేస్తూవుంటే కొంతమంది మంత్రులు రెండవ వైపున భూసంస్కరణలకు వ్యతిరేకంగా ప్రచారం సాగిస్తున్నారు. ఈ విషయంలో కేంద్రంతో పోట్లాడ్డానికి ప్రభుత్వానికి బాసటగా నిలవాలని తిమ్మారెడ్డిగారు భూస్వాములకు విజ్ఞప్తులు చేస్తున్నారు. ఇదిలాగే జరుగుతూవుంటే ప్రభుత్వం మాటలను ప్రజలెలా నమ్ముతారు?

అసలు కొత్త సంస్కరణల మాట అటుంచి ఇప్పటికి చేసిన సంస్కరణ

(మిగతా 2వ పేజీలో)

పరిశ్రమలను దొడ్డిదారిన జాతీయం చేయబోము

—శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, మార్చి 10

జీవితభీమా కార్పొరేషన్ నిధులను వినియోగించి పరిశ్రమలను దొడ్డిదారిన జాతీయం చేయడానికి ప్రయత్నించబోమని ప్రధాని నెహ్రూ నేడు భారత వాణిజ్యసుంకాల సభలో హామీయిచ్చారు. అయితే వాయిదా పేరతాళ్ళసుడి గుండంలోపడి కొట్టుమిట్టాడే పరిశ్రమలను ఆదుకొనే హక్కు మాత్రం ప్రభుత్వానికున్నదన్నారు.

దేన్నయినా జాతీయం చేయదలుచుకొంటే ప్రభుత్వం బాహాటంగానే చేస్తుందని దొడ్డిగారిని అనుసరించబోదన్నారు.

గనుల భద్రత

న్యూఢిల్లీ, మార్చి 10

గనుల భద్రత సమస్యను చర్చించడానికి ఒక మహాసభను జరపడం కోసం కేంద్ర ప్రభుత్వం 15 మందితో ఒక సారధ్యసంఘాన్ని నియమించింది.

పంచదార, పొగాకు వగైరాలపై అమ్మకపుపన్ను రద్దు

హైద్రాబాద్, మార్చి 10

కొన్ని రకాల వస్త్రాలు, పంచదార, పొగాకుపై కేంద్రం అదనపు ఎక్సయిజుపన్ను విధించడంవల్ల రాష్ట్ర ప్రభుత్వం వాటిపైనున్న అమ్మకపు పన్నును కొన్ని షరతులపై రద్దు చేసింది.

ఇవుళి వస్తువులు ఎదుర్కొంటున్న కొన్ని ఇబ్బందుల మూలంగా ప్రభుత్వం షరతులతోపెట్టిన మినహాయింపును తిరిగి పరిశీలించాలని కేంద్రం కోరింది.

అదనపు ఎక్సయిజు సుంకంగల వస్త్రాలకు, అమ్మకపు పన్నుగల వస్త్రాలకు థర్డ్లో తేడా రాకుండే విధంగా పన్నురేట్లను తగ్గించాలని కొన్ని ఇవుళి వస్త్రసంఘాలు కూడా కోరాయి.

ప్రభుత్వం ఈ పరిస్థితిని పరిశీలించి 1957 డిసెంబరు 13 నాటికివున్న మొత్తం నిలవకు అమ్మకపు పన్నుకు బదులుగా అదనపు సుంకం విలువ కట్టి ఒక్కసారే చెల్లించవచ్చును అని చెప్పింది.

అయితే అదనపు సుంకాన్ని అంచనా కట్టడంలో చిక్కులున్నాయని వస్తువులు ప్రభుత్వానికి తెలియజేశారు. అమ్మకపు పన్ను రూపాయికింత అని వుండగా అదనపు సుంకం చదరపు గజానికింత అని వుంది అందుకని ప్రభుత్వం తిరిగి ఈ సమస్యను పరిశీలించి 1957 డిసెంబరు 17 నాటికున్న నిలవలపై సన్న అతి సన్నబట్టల అమ్మకపుధరపై 5 శాతం, నుధ్యరకం, నుతికి, కృత్రిమ పట్టుబట్టల అమ్మకం ధరపై ఒకటిన్నర శాతం చెల్లించవచ్చునని నిర్ణయించింది.

ఈవిధంగా చెల్లించడానికి 1958 మార్చి 15 వ తేదీ వరకూ మాత్రమే వర్తకులకు అవకాశం యిచ్చారు.

భారతదేశానికి సహాయం

అమెరికాలో భిన్నాభిప్రాయాలు

వాషింగ్టన్, మార్చి 10

మార్షల్ పథకం పద్ధతుల మీద భారతదేశానికి అమెరికా 90 కోట్ల డాలర్లు సహాయం ఇవ్వాలని హెచ్.టి. హంఫ్రీ అనే డెమాక్రటిక్ పార్టీ సెనేటరు నేడు కీ ప్రకటనలో సూచించారు. భారతదేశం ఆర్థికంగా క్లిష్టస్థితిలో ఉన్నదనీ, అందువల్ల ఇది అవసరమనీ ఆయన అన్నారు. అమెరికా శాసన సభ ఇప్పుడు మంజూరు చేసిన 22 కోట్ల యూఫై లక్షల డాలర్ల సహాయం చాలదని వారన్నారు.

సెనేటు రిపబ్లికన్ పార్టీ (ప్రస్తుత ప్రభుత్వ పార్టీ) సభ్యుడయిన స్టయిల్స్ బ్రిడ్జెస్ ధోరణి ఇందుకు పూర్తిగా భిన్నంగావుంది. భారతదేశం తటస్థ విధానాలను అనుసరిస్తున్నదికాబట్టి ఇప్పుడు మంజూరైన 22½ కోట్ల డాలర్ల సహాయం కూడా ఇవ్వకూడదని ఆయన అన్నారు.

ఆంధ్ర మున్సిపల్ అధ్యక్ష మండలికి కొత్త కార్యవర్గం

హైద్రాబాదు, మార్చి 10

నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు ఆంధ్ర మున్సిపల్ అధ్యక్ష మండలికి తిరిగి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

ఇక్కడ రెండు రోజులుగా జరిగిన మండలి సర్వసభ్య సమావేశంలో ఇతర కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకొన్నారు.

గుంటూరు మున్సిపల్ అధ్యక్షుడు శ్రీ ఎస్ ని. ఎల్. నరసింహారావు గారు ఉపాధ్యక్షుడు, శ్రీ కె నరసింహారావుగారు కార్యదర్శి, పెద్దాపురం చైర్మన్ శ్రీ యం. రామావుగారు కోశాధికారి

కార్యవర్గసభ్యులుగా క్రిందివారిని ఎన్నుకొన్నారు:

ఎ. ఎరుకునాయుడు – సాలూరు, భోగలింగం – అనకాపల్లి, కె. నాగభూషణం – భీమవరం, శ్రీనివాసన్ – చిర్తూరు, ఎ. నాగభూషణం – నంద్యాల, మహ్మద్ రహింతుల్లా – కడప, కె ఆర్. కృష్ణచెట్టి – హిందుపూరు, ఎస్ సీతారాయుయ్య – ఒంగోలు.

హైద్రాబాదు, మార్చి 11

కామధేన్యాల పరిశోధనకు ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం మొత్తం 70 వేల రూపాయలను మూడు కేంద్రాలకు మంజూరు చేసిందని వ్యవసాయమంత్రి తిమ్మారెడ్డిగారు నేడు శాసనసభ ప్రశ్నసమయంలో చెప్పారు. ఈ కేంద్రాలు సూర్యలంకోట, అనంతపురం, గుంటూరు జిల్లాలో వుంటాయన్నారు. ఈ సమయంలో సరం కేంద్రం భరించిందన్నారు.

ఇండోనేషియా పరిస్థితి

విద్రోహులపై సైనిక చర్యలకుసన్నాహాలు

సింగపూర్, మార్చి 10

మధ్య సుమత్రాలో పోటీ ప్రభుత్వాన్ని పెట్ట సాహసించిన తిరుగుబాటు దారులపై ఇండోనేషియా కేంద్రప్రభుత్వం సైనిక చర్యలను తీవ్రంచేసిందని సింగపూరుకు వార్తలు చేరాయి.

ఈ తిరుగుబాటుదారులపై తగిన సైనికచర్య తీసుకోడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలను పూర్తిచేస్తుందని జకార్తాలో 'ఇండోనేషియా అబ్జర్వర్' అనే పత్రిక ప్రకటించింది మధ్యసుమత్రా సమస్య కేవలం ఇండోనేషియా ఆంతరంగిక సమస్యఅని, దీనితో విదేశాలకు ఎలాంటి సంబంధమూ లేదనీ ప్రపంచానికి రుజువు చేయవలసిన సమయం వచ్చిందని ఈ పత్రిక తెలిపింది ముఖ్యంగా మనిలాలో ఇప్పుడు జరుగుతూన్న ఆగ్నేయాసియా కూటమి సమావేశం దృష్ట్యా ఇది మరింత అవసరమయిందన్నది. మధ్య సుమత్రా తూర్పుకోస్తా సమీపంలోని బెంగ్‌కాలిస్ అనే పెద్ద దీవిని ఇండోనేషియా ప్రభుత్వ సైనికులు ఆక్రమించుకొన్నట్లు వార్తలు చేరాయి దీనిలోని తిరుగుబాటు సైనికదళాలు ఏ మాత్రమూ ప్రతిఘటించలేదనీ, ప్రభుత్వసైనికులు రాకను కనిపెట్టి అవి మంగుగానే సుమత్రాలోకి పారిపోయాయనీ తెలుస్తూంది

ఇదే సమయంలో మూడు ఇండోనేషియా ప్రభుత్వ వ్యతిరేక సంఘాలు మధ్యసుమత్రా పశ్చిమతీరంపై నున్న సైనిక స్థావరాలపై అగ్నివర్షం కురిపిస్తున్నాయి.

అమెరికాసూచనపై ఆసియా ఆగ్రహం

తిరుగుబాటుదారులకు శత్రుపక్షాలు అమెరికావారి కాట్రిడ్జ్ సామగ్రి సరఫరా చేసేవారికి అంతలేగా నమ్మకం లేనట్లే ఇప్పుడు ఇండోనేషియా మధ్యసుమత్రాలో పాలక బాహ్యవర్గాన్ని పెద్దగా నగదులను మూసివేయడానికి నిర్ణయించుకున్నట్లు ఆ కంపెనీ

వారొక ప్రకటన చేశారు ఈ సందర్భంలో ఆ కంపెనీ ప్రతినిధులు జకార్తాలోని అమెరికా రాయబార కార్యాలయోద్యోగులతో ఈ వేళ ఏకాంతంగా సంతనాలు జరిపారు.

మధ్యసుమత్రాలోని కొన్ని అమెరికన్ కుటుంబాలూ, కొంతమంది బ్రిటిష్‌వారూ ఖాళీచేసి పోతున్నారు.

ఈ నూనె గనులపై ఇండోనేషియా కేంద్ర ప్రభుత్వానికి రాయల్టీలను చెల్లించకుండా ఉండేందుకు కాల్టెక్స్ కంపెనీవారు తమకు వాగ్దానం చేశారనీ, ఏమయినాసరే ఈ నూనెగనులను ఇండోనేషియా ప్రభుత్వానికి దక్కనీయమనీ తిరుగుబాటుదారులు తమ పడాంగ్ రేడియోలో ప్రకటించారు

ఇండోనేషియా ప్రభుత్వం తన విమానదళాల నన్నిటినీ సన్నద్ధం చేస్తూందనీ, ప్రైవేటు విమానాలనూ, వైమానికులనుకూడా సమీకరిస్తూందనీ తెలుస్తూంది.

జనరల్ ఎన్నికలకు సన్నాహాలు

జకార్తా, మార్చి 9

ఇండోనేషియాలో రెండవజనరల్ ఎన్నికలకు సన్నాహాలు అప్పుడే ప్రారంభమైనవి 1959 సెప్టెంబరు 20 వ తేదీన రెండవ జనరల్ ఎన్నికలు జరగవలసని ఇండోనేషియా జాతీయ ఎన్నికల సంఘం ప్రకటించింది

దేశంలోని రాజకీయ పార్టీలన్నీ తమ అభ్యర్థుల పేర్లను, ఎన్నికల గుర్తులను తక్షణం తమకు అందజేయాలని కూడా జాతీయ ఎన్నికల సంఘం ప్రకటించింది.

కమ్యూనిస్టుపార్టీ తన అభ్యర్థుల పేర్లను, ఎన్నికల గుర్తులను అప్పుడే జాతీయ ఎన్నికల సంఘానికి అందచేసింది

చాల ప్రమాద భరితం

మధ్యధరా సముద్రకూటమి నిర్మాణానికి ఫ్రెంచిప్రధానిసూచనపై మాస్కోరేడియో హెచ్చరిక

లండన్, మార్చి 10

అట్లాంటిక్ సైనికకూటమికి అనుబంధంగా పశ్చిమ మధ్యధరాసముద్ర కూటమి నొకదానిని నిర్మించేందుకు ఫ్రెంచిప్రధాని ఫెలిక్స్ గైలార్డ్ తలపెడుతున్న పథకం చాల ప్రమాదభరితం అని మాస్కో రేడియో ఈవేళ హెచ్చరించింది.

పశ్చిమ మధ్యధరా సముద్రతీరాన్నున్న దేశాలతో ఒక కూటమిని తయారు చేయడానికి త్వరలో నే లాంకొక పథకాన్ని ప్రతిపాదిస్తానని ఫ్రెంచి ప్రధాని మొన్న ఫ్రెంచి శాసనసభలో ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

ఫ్రెంచి మంత్రివర్గం ఈ వేళ సమావేశమయిందనీ, ప్రధాని గైలార్డ్ తన పథకాన్ని ఈ సమావేశంలో వివరించాడనీ, మంత్రివర్గం ఆ పథకాన్ని ఆమోదించిందనీ పారిస్‌లో అధికారప్రకటన జరిగిందని వార్త

సహకరించడానికిచుట్టూఉన్న దేశాల మధ్య సమస్యను ఆర్థిక సహకారాన్ని గురించి ఈ గైలార్డ్ ప్రతిపాదించిన పథకాన్నికూడా మంత్రివర్గం ఆమోదించింది

బస్సురూట్ల జాతీయకరణ

యజమానుల అభ్యంతరం త్రోసివేత

బందరు, మార్చి 10

బందరు – బెజవాడ రూట్లమీద ఇప్పుడు నడుస్తున్న బస్సుల పర్మిట్లు మార్చి 31 నుండి రద్దుచేస్తూ నేడు జరిగిన కృష్ణాజిల్లా ఆర్. టి. బి సమావేశంలో తీర్మానించారు జిల్లాకలెక్టరు శ్రీ వి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు.

ఈ రూట్లపైగల మొత్తం 42 బస్సుల పర్మిట్లనూ రద్దుచేశారు బస్సు యజమానులు చెప్పుకొన్న అభ్యంతరాలను త్రోసివేశారు.

గుంటూరుజిల్లాలోని గుంటూరు – బెజవాడ బస్సులకు కృష్ణాజిల్లా భూభాగం మీదగల పర్మిట్లు కూడా రద్దుచేసి ఆ యజమానులు తెచ్చిన అభ్యంతరాలను గూడ త్రోసివేశారు. ఇకపోతే గుంటూరుజిల్లా ఆర్. టి. బి. నేడు సమావేశమై గుంటూరుజిల్లా పర్మిట్లను విచారిస్తుంది.

రేపు ఏప్రియల్ 1 నుంచి 26 బస్సులను బందరు – బెజవాడ రూటు మీదా, 8 బస్సులను గుంటూరు – బెజవాడ రూటుమీదా నడుపుకోవడానికి పర్మిట్లను జారీచేయవలసినదిగా రోడ్డుట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ దరఖాస్తు పెట్టుకొన్న సంగతి పాఠకులకు విదితమే.

తెలంగాణా ఉద్యోగుల కష్ట నిష్ఠూరాల పరిశీలన సంఘం

హైద్రాబాద్, మార్చి 10

తెలంగాణా ప్రాంతానికి చెందిన ప్రభుత్వోద్యోగుల కష్టనిష్ఠూరాలను పరిశీలించి, ప్రభుత్వానికి సిఫారసులు చేసేనిమిత్తం ఆంధ్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. పి. పాయ్‌గారి అధ్యక్షతన ముగ్గురుసభ్యులతో మాడిన సంఘాన్నొకదానిని రాష్ట్ర ప్రభుత్వం నియమించినట్లు నేడక్కడ తెలియవచ్చింది ఈ సంఘంలోని రాష్ట్రేతర సభ్యులూ తెలంగాణాకు చెందినవారేనట.

ఆంధ్ర హైకోర్టుకు అదనపు న్యాయమూర్తులు

న్యూఢిల్లీ, మార్చి 10

ఆంధ్ర హైకోర్టుకు శ్రీ సైదకోట సుబ్బలక్ష్మి, చదలవాడ సంజీవరావు నాయుడుగార్లను రెండేండ్ల పర్యంతం ఆంధ్ర హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా రాష్ట్రపతి నియమించారు

ఆంధ్రదేశ చేనేత సహకార సంఘం, లిమిటెడ్.

21/290 నేషాద్రిక్రాస్ వీధి, గవర్నరుపేట, విజయవాడ

సర్వ సభ్య సమావేశం నోటీసు

ఆంధ్రదేశ చేనేత సహకార సంఘం అయిదవ సర్వసభ్య సమావేశం 1958 మార్చి 26 వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు జి ఎం టి రోడ్డుమైగల ఐ ఎల్ టి డి కంపెనికి ఆనుకుని వున్న చేనేత (పరిశోధన, అభివృద్ధి) కేంద్రం, ఆవరణలో మంగళగిరియందు జరుగును గాన, ఈసంఘం వాటాదార్లందరూ సర్వసభ్య సమావేశానికి హాజరు కాగోరుచున్నాము

సంఘపు సహకార సంఘాల ప్రతినిధులందరూ తమను ప్రతినిధులుగా ఎన్నుకొన్న పత్రాలతోకూడా తమను రాగోరుచున్నాము

విజయవాడ.
తి 9-3-58 }

గంజి అన్నయ్య.
మేనేజింగ్ మేనేజర్

హేవిళంబి నామ సంవత్సరం
చాంద్రమాన ఫాల్గుణ మాసం
బహుళ అష్టమి 4-01
తెల్లవారు 19-47

విశాలాంధ్ర

బుధవారం 12-3-58
ఫాల్గుణం 21-1879

చిత్తశుద్ధి?

ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు భూమిశిస్తు, జిల్లాల పరిపాలన, జమీందార్లకు నష్టపరిహారంచెల్లింపు నష్టపరిహారానికు సంబంధించిన 5 కోట్ల 82 లక్షల డిమాండును ప్రతిపాదించుతూ ప్రభుత్వ విధానాన్ని వివరించారు. ఆంధ్ర - తెలంగాణా రెవిన్యూ చట్టాలను సమన్వయపరచి, క్రోడీకరించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని తెలియజేశారు. రాష్ట్రంమొత్తంమీద గ్రామపరిపాలనా పద్ధతిని ఒకే విధంగా రూపొందించే విషయమై ప్రభుత్వం త్వరలో నిర్ణయించగలదన్నారు జమీందారులకు నష్టపరిహారం చెల్లింపు పత్రాల రూపేణా చెల్లించే సంగతినిగురించికూడ ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు.

వీటితో పాటు రెవిన్యూ మంత్రి ఆంధ్ర ప్రాంతానికి వర్తించే భూసంస్కరణల బిల్లును వచ్చే మార్చిశేషంలో తప్పక ప్రతిపాదించగలమని హామీ యిచ్చారు ప్లానింగ్ కమిషన్ ఆదేశాన్ననుసరించి, భూన్యామికి కౌలుదార్లు చెల్లించుతున్న కౌలురేటును తగ్గించాలని కూడ రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.

ఇవన్నీ పాత వాగ్దానాలే! ఐనప్పటికీ అసెంబ్లీ వేదికనుండి ప్రభుత్వం తరఫున రెవిన్యూ మంత్రి తెరిగి పునరుద్ఘాటించినందులకు సంతోషం. ప్రజలకిచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని ద్వితీయ ప్రణాళికలో సూచించిన మేర కైనా భూసంస్కరణలను తక్షణమేఅమలు జరపాలని దేశాభ్యుదయం కోరేవారంతా సహజంగా కోరుతారు

ఐతే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న వాగ్దానాలకు, అమలు జరుపుతున్న కార్యక్రమానికి ఎలాంటి పొంతన వుండటం లేదు "మాటలు కోటలు దాటుతూంటే కాలు గడప దాటటం లేదు"న్న చందంగా వుండంలో ఆశ్చర్యం లేదు

ఉదాహరణకు ఆంధ్ర ప్రాంతానికి వర్తించే కౌలుదారీ బిల్లును రూపొందించునపుడు ప్రణాళికా సంఘ ఆదేశాలను మన మంత్రి సత్తములు ఏమాత్రం ఖాతరు చేయలేదు. పండే పంటలో నాలుగోవంతు లేదా ఐదోవంతు మాత్రమే కౌలు రేటుగావుండాలనిద్వితీయ పంచవర్ష ప్రణాళిక సూచించింది. కాని ఆంధ్ర కౌలుదారీ బిల్లులో పండినపంటలో సగభాగం భూస్వామికి కౌలుదారు చెల్లించుకోవాలని నిర్ణయించి మన మంత్రులు తమకున్న భూస్వామ్యవర్గ పక్షపాతాన్ని నిరూపించుకున్నారు. అంతే కాదు. కౌలుదారీ శాసనం అమలుజరుపవలసి వచ్చినా కఠినంగా అమలుజరపవలసి వచ్చినా ఇంకాదారుణంగా ప్రవర్తించారు నిర్బంధంగా కౌలుదార్లనువారు సాగుచేస్తున్న పొలాలనుండి యజమానులు తొలగిస్తుంటే వారు అడ్డుపడలేదు. అనేకగ్రామాల్లో యజమానులు పోలీసు మద్దతు యివ్వాలని చట్టం వ్యాసయిన పిమ్మట కౌలుదారులకు గూండాలు తిరుగుబాటు చేయలేదు. కౌలు చట్టం అక్షరాలు ఎలావుండాలో నిర్ణయించలేదు. తాముకోరిన సమయానాలో అర్జీలు వేసని స్వసక్తి తాసీల్దార్లు, కౌలు చట్టం పిరిమ్లను టెక్నికల్ కారణాలతో కొట్టివేశారు. ఆచరణలో చూదాపు కౌలు చట్టంలంతా బేధులయ్యారు. కౌలుదారీ రక్షణ చట్టం అనే పేరుతో ఆమోదించబడిన శాసనం ఆచరణలో "కౌలు దారీ భక్షణ" శాసనంగా తయారైంది.

విసాదకరమైన పై అనుభవాల తరువాత రెవిన్యూమంత్రి గారు ప్రభుత్వం తరఫున అసెంబ్లీలో చేసిన ప్రకటనల వెనుక వున్న చిత్తశుద్ధిని ప్రశ్నించవలసి వస్తుంది. ఈ సందర్భంలో మరోసంగతిని కూడ ప్రజల దృష్టికి తేవాలనుకుంటున్నాం.

రెవిన్యూమంత్రిగారు తాము భూసంస్కరణల బిల్లును తేబోతున్నామనీ, కౌలు రేటును ప్రణాళికాసంఘ ఆదేశం మేరకు తగ్గించబోతున్నామనీ అసెంబ్లీ వేదికనుండి ప్రభుత్వపెక్షాన సెలవిచ్చారు. కాని మంత్రివర్గ సభ్యులే బహిరంగసభల్లో భూసంస్కరణలు ససేమి పనికిరావని ఆందోళన చేస్తున్నారు, వ్యవసాయోత్పత్తి దెబ్బతింటుందని శాపనార్థాలు పెడుతున్నారు.

ఉదాహరణకు నెల్లూరులో జరిగిన వ్యవసాయ ప్రదర్శనలో ఉపన్యసించుతూ ఆంధ్రప్రభుత్వ వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ తిమ్మారెడ్డిగారు "రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన వ్యవసాయ సంస్కరణలు ఎందుకూ కొరగానివని" ఎలుగెత్తి చాటారు. "తమ హక్కులకు భంగం కలిగితే సహించమని" ప్రభుత్వాన్ని హెచ్చరించవలసిందిగా భూస్వాములకు సలహా యిచ్చారు.

అసెంబ్లీలో వ్యవసాయ పద్దుపై చర్చకు సమాధానమిస్తూ 10 వ తేదీన తిమ్మారెడ్డిగారు "తాము భూస్వాముల ప్రతినిధులమ"ని చెప్పకోడానికి గర్వపడతామన్నారు. అలాగే ఉభయ గోదావరి ధాన్యోత్పత్తిదారుల సమావేశంలో ఉపన్యసించుతూ ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు భూసంస్కరణలు అరిష్టదాయకమని గోలపెట్టారు.

ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గంలో సభ్యులు - ఆర్థిక మంత్రిత్వం, వ్యవసాయ మంత్రిత్వంలాంటి బాధ్యతగల స్థానాల్లోవున్న ప్రముఖులు - భూసంస్కరణలు పనికిరావని బహిరంగంగా ప్రచారం చేస్తూంటే ప్రజలు ఏ విధంగా అర్థంచేసుకోవాలి? అసెంబ్లీ వేదికనుండి రెవిన్యూమంత్రి చేసిన ప్రకటన ప్రభుత్వ విధానాన్ని తెలియజేస్తూందా? మంత్రివర్గానికి సమిష్టి బాధ్యత అనేది వుందా? లేదా? అమృతసర్ కాంగ్రెసు ఆమోదించిన భూసంస్కరణలను, వార్సా మెంటు ఆమోదించిన ద్వితీయ ప్రణాళికను తృణీకరించే హక్కు కాంగ్రెసుపక్షం తరఫున మంత్రి పదవుల్లో కూర్చున్న పెద్దమనుష్యులకు వుందా?

దేశ శ్రేయస్సుకోరే ప్రజాస్వామ్యవాదులంతా జాగ్రత్తగా పరిశీలించవలసిన సమస్యలివి. నిజాయితీ వున్న కాంగ్రెసువాదులంతా సమాధానాలివ్వవలసిన ప్రశ్నలివి.

సాంఘిక న్యాయం జరగాలంటే భూసంస్కరణలు అవసరమని, కౌలురేటు తగ్గించాలని అసెంబ్లీలో పునరుద్ఘాటించిన రెవిన్యూమంత్రి, కాంగ్రెసు మంత్రివర్గం యావత్తు ఆచరణలో తమ నిజాయితీని నిరూపించుకోవలసి వుంది. అలాగే అమృతసర్ కాంగ్రెసు నిర్ణయాలను బహిరంగంగా ధిక్కరించే పెద్దమనుష్యులకు, తమ పక్షం తరఫున మంత్రిపదవుల్లో తిష్ఠవేసే అర్హత లేదని కాంగ్రెసు అగ్రనాయకత్వంస్పష్టపరచవలసి వుంది. ఇవి చేయనంత కాలం ఆంధ్ర మంత్రివర్గం నిజాయితీని, కాంగ్రెస్ అగ్రనాయకత్వం చిత్తశుద్ధినికూడ ప్రజానీకం సహజంగా శంకించుతారు. తమ బ్రతుకు బాగుపడుతుందనే విశ్వాసం కష్టజీవులకు కలుగదు.

శాసనసభ ప్రశ్నలు

పోలీసు సంఘాలను అనుమతించేది లేదు

శాసనసభలో శ్రీ రంగారెడ్డిగారి ప్రకటన

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాదు, మార్చి 11

పోలీసులు సంఘం ఏర్పరచుకొనవలసిన అవసరంలేదనీ, అలాంటి సంఘం అవాంఛనీయం అని శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారడిగిన ఒక ప్రశ్నకు పోలీసు మంత్రి కొండా వెంకట రంగారెడ్డిగారు నేడు శాసనసభ ప్రశ్నాసమయంలో చెప్పారు.

ఇప్పటికే ఒక పోలీసు సంఘం వున్నదికనుక ప్రభుత్వం దాన్ని గుర్తిస్తుందా అని ప్రశ్నించగా అసలు పోలీసు సంఘాన్ని గుర్తించే ఉద్దేశ్యమే తమకులేదని మంత్రిగారు సమాధానం ఇచ్చారు పోలీసుల్లో వుండవలసిన క్రమశిక్షణావశ్యకత దృష్ట్యా పోలీసు సంఘం సమస్యను ఆలోచించడం సాధ్యం కాదన్నారు.

ఇలాంటి సంఘాల నిర్మాణాన్ని, గుర్తింపును రాజ్యాంగం నిషేధిస్తున్నదా అని శ్రీ రావి నారాయణరెడ్డిగారు ప్రశ్నించగా ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు దానికి సమాధానం ఇస్తూ రాజ్యాంగం నిషేధించక పోయినంతి మాత్రాన అలాంటి సంఘాలను గుర్తించడం పనికిరాదన్నారు.

ఉస్మానియా విద్యార్థి రాష్ట్రంలో పోలీసు సంఘాన్ని గుర్తించిన సంగతిని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ముఖ్యమంత్రి దృష్టికి కొనిరాగా అసలు పోలీసుసంఘం వుందన్న విషయాన్నే ఆయన ఒప్పుకొనలేదు అదీకాక మద్రాసు పద్ధతియనుక అన్ని విషయాలలోను సాంప్రదాయం కాబోదన్నారు.

శ్రీ మందపాటి నాగిరెడ్డి. పోలీసులలో వున్న ఉస్మానియ సమస్యల దృష్ట్యా వారి సంఘాన్ని గుర్తించాలనే ఏకైక కోర్కెను మన్నించడం ఉచితం కాదా?

శ్రీ రంగారెడ్డి పోలీసులు తమ ఇబ్బందులను వ్యక్తిగతంగా ప్రభుత్వానికి చెప్పుకొనవచ్చును.

శ్రీ వావిలాల వారు వ్యక్తిగతంగా అడిగితే మీరు ఖాతరుచేయరు. వారు ఉస్మానియా అడగడానికి మీరు నిషేధాలు పెడుతున్నారు. అలాంటప్పుడు వారు తమ ఇబ్బందుల్ని తొలగించుకోవడం ఎలాగ?

ఈ ప్రశ్నకు మంత్రిగారు సమాధానం ఇవ్వలేదు.

ప్రభుత్వం పోలీసు సంఘాన్ని గుర్తించకపోయినప్పటికీ, కనీసం వారు అందించిన కోర్కెలనైనా పరిశీలిస్తారా అని శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు ప్రశ్నించగా పోలీసులు ఉస్మానియా ప్రతిపాదించే ఏ కోర్కెలను గురించీ ప్రభుత్వం ఆలోచించబోదని రంగారెడ్డిగారన్నారు. పోలీసులు వ్యక్తిగతంగా మొర పెట్టుకొంటే వారిసంగతి ఆలోచిస్తామన్నారు.

పొదుపుకమిటీ నివేదిక

శ్రీ కాసిరెడ్డి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, భొట్టం శ్రీరామమూర్తి, శ్రీ పి. గంగాధరప్పల్లాగార్లు అడిగిన ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు సమాధానం ఇస్తూ సచివాలయానికి సంబంధించినంతవరకు పొదుపు కమిటీవారి నివేదిక తమకు అందించినారు.

ఉద్యోగులెవరికైనా ఉద్వాసన చెప్పుతారా అని ప్రశ్నించగా కొంతమంది ఉద్యోగులను తొలగించక తప్పదని ముఖ్యమంత్రి అన్నారు. అదీకాక ఎక్కువమంది వుంటే అది అసమర్థతకు గారితీస్తుందికదా అన్నారు. సామర్థ్యం అనేది సంఖ్యాబలం కిలగదనీ, సామర్థ్యాన్ని పొదుపును సమన్వయించడమే తమ ఆశయమనీ ఆయన అన్నారు

సింగరేణి బొగ్గుగని

సింగరేణి బొగ్గుగనుల్లో అధికభాగం వాటాలుకొని వాటిని స్వాధీనం చేసుకొనాలని కేంద్రం చూస్తున్నదనీ, అందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించలేదనీ శ్రీ కాసిరెడ్డి ఎల్లమందారెడ్డిగార్ల ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు. గనుల అభివృద్ధికి అప్పుఇవ్వవలసిందని తాము కేంద్రాన్ని కోరామన్నారు. దానికి జవాబు కోసం ఎదురుచూస్తున్నామన్నారు.

సింగరేణి గనుల్లో ఇప్పుడు 18 లక్షల టన్నులబొగ్గు ఉత్పత్తి అవుతూ వుందనీ, కేంద్రం తగు ఆర్థికసహాయం చేస్తే ఈ లక్ష్యం 30 లక్షల వరకు పెరుగుతుందనీ చెప్పారు.

సూరావారి చెరువు

నెల్లూరుజిల్లా సూరావారిపల్లిలో వున్న సూరావారిచెరువు పరిశీలనా పథకాన్ని ప్రభుత్వం విరమించిందని సురోక్ప్రశ్నకుసమాధానంగాచెప్పారు. పరిశీలనకు పెట్టే ఖర్చుకుతగినంత ఫలితం లభించదని ప్రభుత్వం భావించిందన్నారు.

హరిజనులకు నివేశనాలు

శ్రీ స్వర్ణ వేరయ్యగారడిగిన ఒక ప్రశ్నకు నాంఘిక సంక్షేమ మంత్రిగారు సమాధానం ఇస్తూ చిత్తూరుజిల్లా చిన్నతిమ్మరాజుచేతిల గ్రామంలో హరిజనుల నివేశన స్థలాల పథకాన్ని ప్రభుత్వం రద్దుచేసిందనీ, పని త్వరలోనే ప్రారంభం కావలదనీ చెప్పారు.

బలవంతరాయ కమిటీ

బలవంతరాయి మెహతాకమిటీ నివేదికనుగురించి శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు,భాట్టంశ్రీరామమూర్తిగార్లడిగిన ప్రశ్నలకు ప్రణాళికా మంత్రి బసవరాజుగారు సమాధానం ఇస్తూ ప్రభుత్వం ఆ నివేదికను మాత్రప్రాయంగా అంగీకరించిందన్నారు. దాన్ని స్వీకరించి ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారనీ, వారి పరిశీలన పూర్తికాగానే వారి నిర్ణయాలసంగతి సభవారికరుకు పరుస్తామనీ చెప్పారు కాగా ఇంతవరకు ఈ నివేదికపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాలేదన్నారు

ప్రభుత్వం త్వరలో ఏర్పరచబోయే జిల్లా కౌన్సిళ్ళు చట్టబద్ధ కౌన్సిళ్లుగా వుంటాయా అని ప్రశ్నించగా చట్టం అవసరంలేకుండానే వాటిని ఉత్సర్వుద్వారా ఏర్పరుస్తామనీ, కాగా ఈ కౌన్సిళ్ళకు చాలా అధికారాలిస్తామనీ మంత్రిగారు చెప్పారు. ఈవిషయాన్ని ఇప్పుడు ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారన్నారు.

రైల్వే స్లీపర్లు

రైల్వేవారికి స్లీపర్లను సరఫరాచేసే సంస్థపై ఆర్థిక ప్రత్యుత్తరాలు రుగులున్నాయనీ, త్వరలోనే ఈ విషయమై ప్రభుగ్యం ఒక ఒప్పందం చేసుకొంటుందనీ ఆడపుల మంత్రి తిమ్మారెడ్డిగారు స్వర్ణ వేమయ్యగారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

కాళంగిమడుగుగండ్లు

కాళంగిమడుగు గండ్లను గురించి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారడిగిన అన్యవధి ప్రశ్నకు ఇరిగేషన్ సంబంధాంశాన్తూ, గండికారణాలను బిగించడానికి ప్రభుత్వం అధికార సంఘాన్ని కాని, అధికార సంఘాన్ని కాని నియమించలుచుకొనలేదన్నారు

మల్లిమడుగు ప్రాజెక్టు పొంగిపొర్లి కాళంగిమడుగు గండిపడిందని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారనగా ముఖ్యమంత్రి జోక్యంచేసుకొని ఆ రెండు ప్రాజెక్టులూ పూర్తిగా భిన్నమైనవనీ, వానికి సంబంధం ఏమీ లేదనీ చెప్పారు.

గండిపడగానే చీఫ్ఇంజనీరు శ్రీ వెంకటకృష్ణయ్యరు, తుంగభద్రకు చందిన మరొక ఇంజనీరు అక్కడికి వెళ్ళి పరిశీలించి వచ్చారనీ, వచ్చాక్కిం గల్లనే గండ్లు పడ్డాయని వారు నిర్ణయించారనీ శ్రీ జె. వి. నరసింగరావుగారు చెప్పారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం

శాసనసభ అంచనాల కమిటీవారి పరిశీలన

విజయపురి ఉత్తరం, మార్చి 7

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన ఆంధ్రశాసనసభ అంచనాల కమిటీ సభ్యులైన శ్రీ గోపాలరావు ఎర్రోటి (అధ్యక్షులు), శ్రీ పింతులు సుందరయ్య, ఆర్. బి. రామకృష్ణరావు, పి. రంగారెడ్డి, టి. వి. రాఘవులు, కె. జనార్దనరెడ్డి, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, యమ. నాగేశ్వరరావు, శాసనసభ డిపార్టుమెంటు కార్యదర్శి శ్రీ జి. వి. గౌదరి నాగార్జున సాగర్ డామ్ నిర్మాణాన్ని పరిశీలించడానికి మార్చి మూడవతేదీన ఇక్కడికి వచ్చారు. వారు ఆరవ తేదీ వరకూ ఇక్కడున్నారు.

వారిక్కడవున్న మూడు రోజుల్లోనూ డామ్ స్థలంలో జరుగుతున్న పనులనూ, కుడి, ఎడమవైపు కాలువలనూ,కార్మికులకాలనీ, మార్కెటుస్థలం వైగైరాలను పరిశీలించారు.

నాగార్జునసాగర్ డామ్ చీఫ్ ఇంజనీర్తోనూ, నాగార్జున సాగర్ కాలువల చీఫ్ ఇంజనీర్తోనూ వారు చర్చలు జరిపారు.

ఆరవతేదీ సాయంత్రం వారు ఇక్కడ నుండి హైదరాబాద్కు బయలుదేరివెళ్ళారు. హైదరాబాద్లో కూడా ప్రాజెక్టుకు సంబంధించిన ఆఫీసర్లతో మరికొంత చర్చించిన తరువాత వారు త్వరలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణపరిస్థితులను గురించి ఒక నివేదికను సమర్పిస్తారు.

రెవెన్యూపద్దుపై చర్చ

(1వ పేజీ తరువాయి)

లను ఖచ్చితంగా అమలుజరపండి అని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

లక్షలాది ఎకరాల బంజరుభూమిని పడావుగావుంచి ప్రభుత్వం అధికారులోల్పత్తిని గురించి మాట్లాడ్డం వింతగా వుంది

తర్వాత శ్రీ ఎం రాజేశ్వరరావుగారు (కాం.) రెవెన్యూ వసూళ్ళకిన్న అందుకు అయ్యేవ్యయం ఎక్కువగా వుందన్నారు. శిస్తువసూళ్ళను పంచాయితీలకు అప్పజెప్పి వసూలైనదానిలో 12 శాతం వారికిచ్చినట్లయితే ఈ ఖర్చు తగ్గుతుందన్నారు దీనివల్ల ఇప్పటికన్నా ఎక్కువధనం మిగులుతుందన్నారు. అటు పంచాయితీలకు అదనపు ఆదాయంకూడా వస్తుందన్నారు.

శిస్తువసూళ్ళ విషయంలో జరుగుతున్న దురంతాలను ఆయన మేర్కొని రెవెన్యూవసూళ్ళ చట్టాన్ని సవరించాలని కోరారు.

ఆంధ్ర కౌలుదారీచట్టాన్ని అమలు జరిపినందుకు ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ చట్టం వల్ల కౌలుదార్ల రక్షణకు మారుగా శేదఖలీ లెక్కువయ్యాయన్నారు. నిండా నీరున్న చెరువులు రైతులకు పట్టాలిచ్చిన భూములుగా లెక్కలలో నమోదు అయివుండడం చాలా ఆశ్చర్యంగా వుందన్నారు.

శ్రీవి. రామిరెడ్డి (సేవనలిస్టు)ప్రతి సంవత్సరం ఎంతపన్ను చెల్లించాలో రైతుకు తెలియడం లేదన్నారు అంతా యజమాని, కరణాల దయాధర్మభిక్షంపై ఆధారపడివుంది. ఈ విధానాన్ని మార్చి పట్టాన్ని సవరించాలని ఆయన కోరారు.

భూసంస్కరణలు చేసే సందర్భంలో భూమిని చిన్నఖండాలుచేసి భూమిలేని నిరుపేదలకిస్తే అధికాహారోత్పత్తి జరగదు. భూమిని రైతులకే పంచితే అది సాధ్యమౌతుంది.

తక్కావీ రుణానికి దరఖాస్తుపెట్టి డబ్బు వెయ్యితెచ్చుకోనేసరికి రైతుకు ప్రాణంపోతుంది. ఈ రుణం త్వరగా సులువుగా లభ్యమయే ఏర్పాటు చేయాలి అని ఆయన అన్నారు.

శ్రీ అనంతరెడ్డి (పి. డి. ఎఫ్. కమ్యూనిస్టు) తెలంగాణాలో గ్రామోద్యోగులకు న్యాయం చేయాలన్నారు. భూసంస్కరణలను ఇకేమాత్రం జాగుచేసినా తీవ్రపరిణామాలు సంభవించగలవని హెచ్చరించారు. గ్రామపాలనలో వున్న అవినీతినీ, ఆశ్రిత పక్షపాతాన్నీ ఆయన తీవ్రంగా విమర్శించారు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజుగారు నష్టపరిహారాన్ని సగదుగా చెల్లించాలని వాదించారు.

శ్రీ కళా వెంకటరావు నిన్న రుణపత్రాలలో పరిహారాన్ని ఇస్తామన్నది లక్షలుచెల్లించవలసిన పెద్ద జమీందార్లకుమాత్రమే. చిన్న భూస్వాములకు నగదులోనే ఇస్తాం.

శ్రీ నూకల రామచంద్రారెడ్డి (కాం.) భూస్వామి అమాయికీలో చేస్తూ కూలీలను పెట్టి చేయించే వ్యవసాయాన్ని స్వంతవ్యవసాయంగా పరిగణించాలన్నారు. హైద్రాబాదు భూముల చట్టంలోని 47వ సెక్షను క్రింద జరిగిన బదిలీల నన్నిటినీ గుర్తించాలని కోరారు.

శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి (పి. డి. ఎఫ్. - కమ్యూనిస్టు) ప్రభుత్వం మాటిమాటికీ వాగ్దానాలు చేస్తున్నదే కాని ఆ వాగ్దానాలను చెల్లించడాని కెట్టిదర్యలనూ గైకొనలేదన్నారు. లావుని భూములపై సాగుహక్కును ఖాయపరచడం, కౌల్దార్ల కౌలు హక్కునురక్షించడం, రైతుల కజ్జా హక్కును రక్షించడం అనేవి ప్రభుత్వం తక్షణం గైకొనవలసిన చర్యలు అన్నారు. కాని ఈ విషయంలో ప్రభుత్వం దారుణంగా విఫలమయిందన్నారు.

జిల్లాలో భూస్వాములకూ, స్థానిక కాంగ్రెసువారికీ ఉద్యోగులు లొంగిపోయి కీలుబొమ్మలుగా మారిన ఉదంతాలనేకం ఆయన పేర్కొన్నారు.

వేంపల్లి గ్రామంలో ఒక భూస్వామికి చెందిన భూమిని హరిజనులయిళ్ళకోసం రెవెన్యూ అధికారులు కేటాయించారు. కాని భూస్వాములు, కాంగ్రెసు నాయకులు జోక్యం చేసుకొన్న ఫలితంగా స్థానికాధికారుల నిర్ణయాన్ని రద్దుచేస్తూ పైనుంచి వుత్తర్వులు వచ్చాయి. అలాగే అన్నారం చెరువు క్రిందగల పెద్ద ఆయకట్టు దార్లకు స్థానికి కాంగ్రెసు నాయకులజోక్యం ఫలితంగా నీరు దొరకడంలేదు అని శ్రీ నరసింహారెడ్డిగారు చెప్పారు.

శ్రీ చిదంబరరెడ్డి (కాం) అనంతపురం జిల్లాలో మైనరు ఇరిగేషన్ పనులను ఉపేక్షిస్తున్నారన్నారు పెద్ద ప్రాజెక్టులకు ఖర్చుపెట్టేదానిలో కనీసం పదవవంతు మైనరు ప్రాజెక్టులకు ఖర్చు పెట్టాలన్నారు.

కడపజిల్లాలో ఫసల్ జాస్తీ (రెండవ పంటకు నీటితీరువా - సం॥) మినహాయించాలని కోరారు తాను భూసంస్కరణలకు వ్యతిరేకిని కాదన్నారు కానీ పట్టాల వారి ఆదాయానికి పరిమితి పెట్టి నప్పుడే భూములకు పరిమితి పెట్టాలని చెప్పారు.

శ్రీ జి. రామకృష్ణ (సో.) గ్రామసీమకు జీవనానికి తగు వేతనం ఇవ్వాలన్నారు. గత అయిదేళ్ళుంచీ ఆ కనీస జీతానికి కూడా నోచుకోని గ్రామసీమకార్మికులు చాలామంది వున్నారని ఆయన కొన్ని ఉదంతాలను పేర్కొన్నారు.

శ్రీ వి గోపాలకృష్ణ (ప్రజా పార్టీ) చిన్న ఈనాందార్లను, జమీందార్లను ఒకలాగే చూడ్డం అన్యాయం అన్నారు.

శ్రీ పి సూర్యనారాయణ (స్వ) పళ్ళతోటలను భూ సంస్కరణల నుంచి మినహాయించాలన్నారు

శ్రీ వేముల కూర్మయ్య (కాం.) భూ సంస్కరణల విషయంలో తలెత్తిన సమస్యలను పరిష్కరించాలంటే సహకార ప్రాతిపదికపై వ్యవసాయాన్ని వ్యవస్థీకరించడం ఒక్కటే మార్గమన్నారు.

లంక భూములను సాగు చేసుకొంటున్న హరిజన ఫీల్డులేబరు సహకారసంఘాలను దెబ్బతీయడంలోసం ప్రభుత్వం నానాకులాల సహకార సంఘాలు నిర్మిస్తోందన్నారు. ఈ హరిజన వ్యతిరేక విధానాన్ని ప్రతిఘటిస్తూ మంత్రివర్గంలో హరిజనుడైన సంజీవయ్యగారు పోరాడవలసిందన్నారు. కాని దురదృష్టవశాత్తు సంజీవయ్యగారు హరిజనుల ప్రయోజనాలను కాపాడ్డంలో విఫలులయ్యారన్నారు. లంకభూముల్లో శివంతులు లీస్లుగా వుంచాలన్న నిర్ణయాన్ని ఆయన విమర్శించారు.

శ్రీ రమణారెడ్డి (కాం.) నెల్లూరు జిల్లా కిరువుప్రాంతాలనుండి కొందరు పేదలు ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారన్నారు. ప్రభుత్వం సహాయ కేంద్రాలను నెలకొల్పాలని కోరారు

ప్రతిపక్షం తరఫున శ్రీ మందపాటి నాగిరెడ్డిగారు చర్చకు ముగింపుగా కళా వెంకటరావుగారు జవాబిచ్చారు.

పెట్టుబడుల విషయంలో ప్రైవేట్ రంగమే మెరుగు

వాణిజ్యమండలి విందులో ప్రముఖ పారిశ్రామికవేత్త బిర్లా ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 10

ద్వితీయ ప్రణాళిక పెట్టుబడి లక్ష్యాన్ని ప్రైవేటురంగం సాధించింది అనేక రంగాలలో ఉత్పత్తిని పెంచడానికి ఊరకలు పెడుతూంది. కాని ప్రభుత్వరంగం పరిస్థితిమాత్రం ఇందుకు పూర్తిభిన్నంగావుంది అని ప్రముఖపారిశ్రామికవేత్త జి. డి. బిర్లా భారత వాణిజ్యమండలి వారిచ్చిన విందులో నేడు ప్రసంగిస్తూ చెప్పారు

ప్రభుత్వరంగం, పెట్టుబడికి సంబంధించి నంతవరకు లక్ష్యాన్ని సాధించవచ్చునేమో కాని ఉత్పత్తి విషయంలో మాత్రం చాలా వెనుకబడివుందని ఆయన అన్నారు.

అసలు ప్రైవేటు, ప్రభుత్వ రంగాలలోని పారిశ్రామిక లక్ష్యాలు అసంతృప్తికి కారణాలుకావు. కాని వ్యవసాయక రంగంమాత్రం చాలా నిరాశా జనకంగావుంది. ఈ రంగంలో మనం దారుణంగా విఫలులమయ్యాం అని ఆయన అన్నారు.

వ్యవసాయ రంగంలో వైఫల్యం జరిగితే మొత్తం ప్రణాళిక కుప్పగా కూలిపోగలదనీ, ఈ రంగంలో తీవ్రమైన పొరపాట్లు జరిగాయనీ, లక్ష్యాలను సరిగా నిర్ణయించలేదనీ ఆయన విమర్శించారు.

వ్యవసాయానికి కీలకం ఎక్కువ ఎరువులు, ఎక్కువ నీరు. అందుకని ఈ రెంటినీ దృష్టిలోపెట్టుని ఇప్పటికైనా మన ప్రణాళికను తిరిగి రచించడం మంచిది. ఎక్కువ ఎరువులు, ఎక్కువ నీరు, ఎక్కువ భారీ యంత్రాలు మనకిప్పుడు అవసరం అని ఆయన అన్నారు

దేశం చేపట్టిన సోషలిస్టులక్ష్యాన్ని ప్రస్తావించి శ్రీ బిర్లా ఇలా అన్నారు

పారిశ్రామికులు ఈ లక్ష్యానికి తమ మేలుకోసమే స్వాగతి మివ్వాలి. ఎక్కువ సంపద సృష్టి అనేది సోషలిజానికి పునాదిగా వుండాలి. మన ప్రయోజనాలు పూర్తిగా ప్రజల ప్రయోజనాలతో ముడివడివున్నాయి. దేశంలో సౌభాగ్యం లేనంతకాలం మనం సరుకు ఎవరికి అమ్ముతాం?

ప్రణాళికవల్ల ఎక్కువ ఉద్యోగ కల్పన ఏర్పడలేదు. ఆ విషయంలో మాత్రం సోషలిస్టుతరహా సమాజానికంటా చాలా వెనుకబడి వున్నాం.

ప్రైంపేటురంగానికి సంబంధించి నంతవరకు పెట్టుబడి లక్ష్యాన్ని సాధించాం. తత్ఫలితంగా అనేక రంగాలలో ఉత్పత్తి పెరిగింది.

బట్టవిషయంలో అంగర్లు లేవుకాని 850 కోట్ల గజాల బట్టను ఉత్పత్తి చేయడం కష్టమేమీకాదు. విదేశీ మారకం కొరతవల్ల నిమెంటు ఉత్పత్తి లక్ష్యానికి కొద్దిగా వెనుకబడింది.

ఇదిలా వుండగా ప్రభుత్వరంగం పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా వుంది. ఉక్కు ఉత్పత్తిని సాధించడం సంభవమే కానిబొగ్గువిషయంలోకోటి 60 లక్షలటన్నుల లక్ష్యంపెట్టుకొనగా ఉత్పత్తి అయింది 35 లక్షల టన్నులు మాత్రమే. ఎరువులు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కూడా లక్ష్యానికి చాల వెనుకబడివుంది.

ప్రభుత్వ రంగంలో లక్ష్యాలను సాధించలేక పోయినందుకు నేనెవరినీ నిందించడంలేదు. సిబ్బంది, సరియైన నిర్వాహకులు కొరత అవడంవల్లా, అనుభవం తక్కువఅవడంవల్లా ప్రభుత్వ రంగంలో లక్ష్యాలను సాధించడం చాలా కష్టం. లక్ష్యాలు సిద్ధించేటట్లు ప్రభుత్వం ప్రయత్నించగలదనే నమ్మకం నాకుంది.

దేశసంపదలో దాదాపుసగం వ్యవసాయంనుంచివస్తోంది. కానిప్రభుత్వం వ్యవసాయంపట్ల తగు శ్రద్ధ చూపడంలేదు. ఆహారధాన్యాలు వాడ్యా పంటలుకూడా ఎక్కువ పండించడానికి అనువైన చర్యలను ప్రభుత్వం తీసుకోవాలి

సినిమా ఆపరేటర్ల పరీక్షా ఫలితాలు

విజయవాడ, మార్చి 10

విజయవాడలో జనవరి 20, 21, 22 తేదీలలో జరిగిన సినిమా ఆపరేటర్ల పరీక్షలలో ఈ దిగువ నంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులు 9
25 26.

ఉత్తీర్ణులు: 1 2 4 7 8 10 11 12 13 14 15 16 18 19 20 22 23 24 28 29 31 32 33 35 41 42 43 44 45 47 48 50 51 52 55 56 57 58 60 61 62 63 64 65 67 69 70 72 75 78 81 83 85 86 87 92 96 97 98 105.

కేరళ ఆహారసమస్య

జాతీయసమస్యగా గుర్తించేందుకు కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 10

కేరళలో ఆహారపదార్థాలకొరతను ఒక జాతీయ సమస్యగా పరిగణించి, అక్కడి నీటిపారుదల పథకాలకు అదనపు సొమ్మును కేటాయించేందుకు కేంద్రప్రభుత్వం అంగీక

మూడూ కాంగ్రెస్‌ప్రభుత్వాలే కాని వంశధార నిర్మించలేదు

పాలకొండ సభలో శ్రీ నాగిరెడ్డి విమర్శ

పాలకొండ, మార్చి 10

"ఎన్నికలకు ముందు వంశధార ప్రాజెక్టు నిర్మిస్తామని వాగ్దానాలుచేసి ఈ ప్రాంతంలోని ప్రజలచే ఓట్లు వేయించుకోవడం కాంగ్రెస్ నాయకులకు పరిపాటి. ఎన్నికల అనంతరం ప్రాజెక్టు నిర్మాణంగూర్చి అడిగితే ఒరిస్సా ప్రభుత్వం ఒప్పుకోలేదని ఆంధ్ర, ఆంధ్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని ఒరిస్సా, మేము ఒప్పుకొన్నా ఢిల్లీ ప్రభుత్వం అడ్డగించేస్తున్నదని ఈ రెండు ప్రభుత్వాలు అంటున్నాయి. ఈ మూడూ కాంగ్రెస్ ప్రభుత్వాలే" అని రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు (ఎం పి) ఇక్కడ జరిగిన బహిరంగసభలో చెప్పారు.

పాలకొండ మార్కెట్‌లో ఈనెల 5 వ తేదీ పురపయం బహిరంగసభ జరిగింది. సుమారు మూడువేలమంది హాజరైనారు. పాలకొండలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరగడం ఇదే మొదటిసారి. శ్రీముదిలి పరాంకుశం నాయుడుగారు ఈ సభకు అధ్యక్షత వహించారు

శ్రీ నాగిరెడ్డిగారు తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు

"నేటి పరిపాలనలో మీకు అడుగడుగున కనిపిస్తున్నది ఇంకొక్క విషయం. ఒకవర్గం కష్టపడితే యింకొకవర్గం దోపిడీ విధానంతో సుఖపడుతుంది. దీనికి ఉదాహరణగా మీకు అందరికీ తెలిసినది మా యల మరాఠీ టి. టి. క్రిష్ణమాచారి చేసిన ముంద్రా కుంభకోణం.

అంతేకాదు. అమాయక ప్రజల కళ్ళలో కారంకొట్టి ఇటువంటి పనులెన్నో చేస్తుంది అమూల ఢిల్లీ ప్రభుత్వం ఇదివరకు మనం రైలు ఇంజన్లు విదేశాలనుండి తెప్పించుకొనే వారం. ఒక ఇంజను కొనుబడి, ఖర్చులతోసహా ఇన్ని లంచమునుండి మనదేశం చేరేసరికి 4 లక్షల 80 వేల రూపాయలు అయ్యేది. ఇదేఇంజను జపానునుండి మనదేశం చేరుకొనేసరికి 1 లక్షల 90 వేల రూపాయలు అయ్యేది. ఇంజన్లు విదేశాలనుండి దిగుమతి చేసుకోవడంవలన డబ్బు చాల ఎక్కువఖర్చు అవుతుందని, ఇంజన్ల నిర్మాణ కార్మాగారాన్ని మనదేశంలోనే పెట్టాలని ప్రయత్నించింది కాంగ్రెస్ ప్రభుత్వం.

ఈ ఉద్దేశం చాలామంచిదే కాని పెద్ద పెట్టుబడిదారైన తాతాకంపెనీవారికి వడ్డీ, కాలపరిమితులు లేక 2 కోట్ల రూపాయలు అప్పుగా యిచ్చి ఇంజన్లు తయారుచేయమంది. అంతేకాక 50 లక్షల రూపాయలు ఉచితంగా కార్మికులకు గృహాలను నిర్మించమని యిచ్చింది పెట్టుబడిదారుకి. నేడు తాతా కంపెనీలో తయారైన రైలుఇంజను 1 కి 6 లక్షల 60 వేల రూపాయలకు కొంటోంది మన ప్రభుత్వం. దీన్నిబట్టి పెట్టుబడిదారుకు ఒక ఇంజను దగ్గర ఎంత లాభాన్ని ముట్టచెబుతున్నారో ఆలోచించండి.

ఇటువంటి కుంభకోణాలు అనేకం జరుగుతున్నాయి. కాంగ్రెస్‌పార్టీకి నిధిగా తాతాకంపెనీవారు 14 లక్షలు రూపాయలు, ఉత్తరప్రదేశ్ పంచదార ఫ్యాక్టరీవారు 40 లక్షలు రూపాయలు సమర్పించారంటే ప్రభుత్వం ఈ పెట్టుబడిదార్లకు ఎన్ని కోట్ల రూపాయలు లాభం ముట్టచెప్పి వుంటుందో ఊహించండి" అని శ్రీ నాగిరెడ్డిగారు తెలియజేశారు

కాంగ్రెస్ 10 సంవత్సరాలుగా సాధించలేని పనుల్ని ఈ నాడు కేరళలో కమ్యూనిస్టులు పరిపాలనలోనికి వచ్చిన 10 మాసాల్లో సాధించారని చెప్పారు.

పాలకొండ తాలూకా కమ్యూనిస్టు కమిటీవారు పార్టీనిధికి వసూలుచేసిన 398 రూపాయలు, పాలకొండ టైలర్లసంఘం 18 రూపాయలు శ్రీ నాగిరెడ్డిగారికి సమర్పించారు. తరువాత డాక్టరు కె. ఎస్. శాస్త్రిగారి డిస్పెన్సరీలో పాలకొండ తాలూకా కమ్యూనిస్టు సభ్యులను శ్రీ నాగిరెడ్డి గారు పరిచయం చేసుకొన్నారు.

బొబ్బిలిలో సభ

బొబ్బిలి వేణుగోపాలస్వామి ఆలయంవద్ద శ్రీ సోలాకొండలరావు గారి అధ్యక్షతను ఈ నెల 6 వ తేదీన బహిరంగసభ జరిగింది శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు ద్వితీయ పంచవర్ష ప్రణాళికి, భూసంస్కరణలపై కమ్యూనిస్టులదృక్పథంగురించిఉపన్యసించారు సభకు నాలుగువేలమంది ప్రజలు హాజరైనారు.

శ్రీ నాగిరెడ్డిగారు కమ్యూనిస్టు పార్టీ నిధికి విజ్ఞప్తి చేయగా అప్పటికప్పుడే రు 47 లు వసూలైనాయి. దీనితో కలుపుకొని తాలూకా మొత్తంగా ఇప్పటికి రు 395 లు వసూలైనాయి. రు 1100 లు వాగ్దానాలు వచ్చాయి.

ఏటికొప్పాక కార్మికులపై సాగిస్తున్న నిర్బంధవిధానాన్ని నిరసిస్తూ అరెస్టుచేసిన కార్మికులందరిని వెంటనే విడుదలచేయాలని, కార్మికుల కోర్కెలను ట్రిబ్యునల్ కుపంపాలని, బొబ్బిలి సీతానగరం కార్మికుల కోర్కెలను బలపరుస్తూ సభలో తీర్మానించారు.

సభానంతరం బొబ్బిలి శ్రీ విజయ కళామండలివారు బుర్రకథ చెప్పారు.

సభకు వచ్చిన జనంలో కోవెల మండపంపై ఉన్నవారిని బొబ్బిలి రాజా సిబ్బంది బయటికి పంపివేశారు ఇంకా అనేక ఆటంకాలు కల్పించారు.

పులివెందులలో పార్టీనిధి వసూళ్లు

పులివెందుల, మార్చి 10

కడపజిల్లా పులివెందుల పట్టణ కమ్యూనిస్టుకమిటీ సమావేశం ఈ నెల 4 వ తేదీన జరిగింది. తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కె. దస్తగిరిగారు సమావేశంలో మాట్లాడారు.

సమావేశానికి హాజరైన సభ్యులు పార్టీనిధికిగాను రు 100 లు విరాళమిచ్చారు. ఇప్పటికి, పార్టీ సభ్యుల నుండి, పట్టణ ప్రజలనుండి రు 200 లు వసూలయినాయి.

పెండ్లి కానుక

కాజ, మార్చి 10

దివితాలూకా కాజ గ్రామంలో శ్రీ వక్కలగడ్డ లక్ష్మయ్య, శేషమ్మ గార్ల వివాహసందర్భంలో కమ్యూనిస్టు పార్టీకి వంద రూపాయలు విరాళమిచ్చారు

తెంగాణా ప్రభుత్వ ఉపాధ్యాయుల కోర్కెలు

ప్రభుత్వ వైఖరికి నిరసన

హైద్రాబాద్, మార్చి 10

తెలంగాణా ప్రభుత్వ ఉపాధ్యాయులపట్ల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ హైద్రాబాద్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అత్యవసర సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు ఈ సమావేశం మార్చి 8 వ తేదీ సెంట్రల్ ప్రయివేటుస్కూలులో శ్రీ వి. రాఘవా చార్యులుగారి అధ్యక్షతను జరిగింది.

ఏప్రిల్ 5 వ తేదీలోగా ఈసంఘం యొక్క న్యాయసమ్మతమైన కోర్కెలను ప్రభుత్వం తీర్చకపోతే తీవ్రమైన చర్య తీసుకోవలసివస్తుందని హెచ్చరించారు.

సంఘంయొక్క కొత్తనియమావళి ఆమోదింపబడింది. ఇకముందునుండి ఈసంఘం "ప్రభుత్వోపాధ్యాయుల సంఘం, ఆంధ్ర ప్రదేశ్" అని వ్యవహరింప బడుతుంది.

మాజీ హైద్రాబాద్ రాష్ట్రంలోని అర్హతలు, యోగ్యతలను అనుసరించి ఉపాధ్యాయులకు వెంటనే హైద్రాబాద్ స్కేళ్ళలో ప్రమోషన్లు యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ వేరొక తీర్మానం చేశారు.

కేంద్ర కార్యాచరణ సంఘం ఎప్పటి కప్పుడు ఇచ్చే ఆదేశాలను అమలు పరచడానికై జిల్లా, తాలూకా కార్యచరణ సంఘాలను నెలకొల్పాలని నిశ్చయించారు.

విద్య, వైజ్ఞానిక కార్యకలాపాలు ఎక్కువగా జరపడానికి, విద్యారంగంలో పరిశోధన, ఇతర విద్యావిషయాలు నిర్వహించడానికి ఉపాధ్యాయ సంఘానికి అనుబంధంగా "హైద్రాబాద్ విద్యాలయం" నెలకొల్పాలని కూడా తీర్మానించారు.

తెల్ఖులు

దర్మిలా మైనరు యినాము

భూములు - హక్కులు

మహాశయా!

1956 లో జమీందారు గ్రామములలోని మైనరు యినాములను గురించి సుప్రీం కోర్టు వారు ఒక తీర్పు యిచ్చారు. ఆ తీర్పు, దర్మిలా యీ నామములకు సంబంధించినది 1802 సంవత్సరానికి దరిమిలా, జమీందార్లు వ్యవహారాలచే యివ్వబడిన జమీందారీ గ్రామములలోని మైనరు యీనామములని పిలువబడుతున్నాయి. ఇట్టి యీనామములుగూడా ఆతీర్పు ప్రకారం ఎస్టేట్లతోపాటు రద్దు అయిపోయి ప్రభుత్వమునందే రెస్టు అయినవి. వాటిపై శిస్తును ప్రభుత్వమే వసూలుచేసుకోవాలి. ఆ భూములయందు రైతులకు శాశ్వతి జిరాయితీ హక్కులున్నవి యీనాం దార్లకు ప్రభుత్వం నష్టపరిహారమును చెల్లించుతుంది. ఇట్టి యీనాం దార్లు ల్యాండులార్డులని, మైనరు యీనాములు యెస్టేటు భూగములనీ, రైతులకు శాశ్వతి జిరాయితీ హక్కులు ఉన్నవనీ, యీనాం దార్లు నష్టపరిహారమును పొందుతారనీ, ఈ తీర్పు స్పష్టీకరించియున్నది. అయితే చాలమంది యీనాందార్లు 1956 తాలూకు 37 మైనరు యీనాముల రద్దుచట్టం 4 వ సెక్షనుకు విపరీతార్థములుదీసి అట్టి భూములను యిష్టము విక్రయించుచున్నట్లు రైతులను తొలగించుచున్నట్లు శిస్తువంతుకు తమకు హక్కువున్నదని వాదించుతున్నట్లు తెలుస్తోంది. అమాయక రైతులు కొందరు యీ విధమైన వాదనలకు మోసపోయినట్లు గూడ తెలుస్తోంది. 1956 సంవత్సరం 37 వ చట్టం 4 వ సెక్షను, దర్మిలా ఈనాంలకు వర్తించదు. మైనర్ తెల్పిన తీర్పు వచ్చిన తరువాతనే, అందులోని సంగతులను పూర్తిగా తెలిసికొన్నమీదటే మన ప్రభుత్వం 1956 వ చట్టమును 14-12-56 వ తేదీన అమలులోనికి తెచ్చింది.

అందువలన యీ చట్టములోని 4 వ సెక్షను దర్మిలా యీనాములకు వర్తించదు. ఈ సెక్షను ప్రకారం 1802 సంవత్సరం పూర్వం యివ్వబడిన జమీందారీ గ్రామాలలోని మైనరు యీనాము భూములకు మాత్రమే యీనాందార్లు రైతువారీ పట్టాలను పొందుటకు అర్హులైయున్నారు. 1802 సంవత్సరానికి దరిమిలా జమీందారీ గ్రామాలలో పుట్టిబడిన మైనరు యీనాము భూములకు రైతులకే పట్టా లీయబడతాయి. 1802 సంవత్సరానికి పూర్వం జమీందారీ గ్రామాలలో యివ్వబడిన మైనరు యీనాము భూములతాలూకా క్విట్ రేటు వసైరాలు పేషకష్‌లో చేరియున్నయెడల అట్టి భూముల విషయములో రైతులు పట్టాలకై పోరాడవలసి యున్నది. మైనర్ తెల్పిన తీర్పు 1956 సంవత్సరం ఆంధ్రా లా టైమ్స్ 14 వ పేజీలో ప్రకటింపబడినది జమీందారీ గ్రామములలోని దరిమిలా మైనరు యీనాముభూములను స్వాధీనం గల్గిన రైతులు మోసపోక రైత్వారీ పట్టాలను పొందవలసియున్నది. భూముల స్వాధీనమును కోల్పోకూడదు.

ఈనాం గ్రామాలకు సంబంధించిన ఖండ్రికలు, శివాగ్లను గురించి మాత్రమే 1956 సంవత్సరంలో మన ప్రభుత్వం చట్టమును సవరించి యెస్టేట్లుగా మార్చింది. రైత్వారీ గ్రామాలకు సంబంధించిన ఈనాము ఖండ్రికలకు, శివాగ్లకు యింతవరకు శాసనము చేయలేదు.

జమీందారి గ్రామాల తాలూకు 1802 సంవత్సరం దరిమిలా పుట్టబడిన యీనాం ఖండ్రికలు శివాగ్లపైన తెల్పిన తీర్పుక్రిందకు వచ్చును. ఇట్టి ఖండ్రికల శివాగ్ల భూములకు రైతులకే రైత్వారీ పట్టాలను ఈయవలసి యున్నది ఈ విషయముల గురించి రైతులు జాగ్రత్తవహించి స్థిరత్వ సలహాను పొందుతూ వుండాలి. రైత్వారీ గ్రామాలకు సంబంధించిన ఖండ్రికలు, శివాగ్లను ఎస్టేట్లుగా పరిగణించేంత ప్రసక్తిలేదు. ఒత్తిడి లేవాలి. ప్రభుత్వంగూడ ఈవిషయమై పునరాలోచించి సవరణచట్టం తేవలసియున్నది. ఈనాందారీ, జమీందారి, రైత్వారీ ఖండ్రికల, శివాగ్ల విషయంలో లేడాలను చూపించుటకు యిట్టి కారణమును కన్పించును. రైత్వారీ గ్రామాలకు సంబంధించిన ఖండ్రికలు చాలా వున్నాయి. ఈ ఖండ్రికల, శివాగ్ల భూములు చిరకాలం నుండి రైతాధీనమై ఉన్నాయి. రైత్వారీ గ్రామాలలో ఆదిలో రైతులకు భూమి హక్కుల గుర్తించిన ప్రభుత్వం, ఇట్టి గ్రామాల ఖండ్రికల, శివాగ్ల భూములయందు రైతులకు శాశ్వత హక్కులు గల్పించకపోవడం హాస్యాస్పదం. ప్రభుత్వం వెంటనే ఈ విషయమై ఎస్టేటు పద నిర్వచనమును సవరించవలసియున్నది. లేదా యిట్టి రైతులకు భూములయందు మరొక రూపేణా హక్కులను కలుగజేయాలి.

ఇట్లు,
ఆరెకపూడి రామనాథం,
విజయవాడ.

విశాఖ కౌన్సిల్ వైస్‌చైర్మన్‌గా శ్రీ టి. ఎస్. ఎస్. రాజు ఎన్నిక

విశాఖపట్నం, మార్చి 8

విశాఖపట్నం మునిసిపాలిటీ వైస్‌చైర్మన్‌గా వుండిన శ్రీ గంధి పద్మరాజుగారు రాజీనామా యివ్వగా యేర్పడిన ఖాళీ భర్తీచేయుటకు యీరోజు సాయంత్రం సమావేశమైన కౌన్సిల్, శ్రీ టి. యస్ యం. రాజుగారిని ఏకగ్రీవంగా యెన్నుకొన్నది. తర్వాత వారు పురపీఠం గుండా ఆసీనులైనారు.

మునిసిపల్ చైర్మన్‌గావున్న శ్రీ భానోజీరావుగారిపై అవిశ్వాసాన్ని ప్రకటించి తీర్మానానికి నోటీసు యిచ్చిన ప్రతిపక్ష సభ్యులు 24 గురు 3 గ్రూపులకు చెందివున్నారనీ, శ్రీ టి యస్. యస్. రాజుగారు అవిశ్వాస తీర్మానం ప్రస్తావన కొచ్చిన సమయం నాటినుండి ప్రతిపక్షంలోకి నడిచిన, అంతక్రితంవరకు అధికారపక్షంలో వుండిన 10 మంది గ్రూపు నాయకుడన్న సంగతి పాఠకులకు తెలిసినదే

వైస్‌చైర్మన్ స్థానానికి యెవరిని ప్రతిపక్షం తరఫున అభ్యర్థిగా నిలబెట్టాలనేది యీ మధ్యకాలంలో తీవ్రమైన చర్చనీయాంశంగా ప్రతిపక్షసభ్యుల నెదుర్కొంది. ప్రతిపక్ష సభ్యులు 24 గురిలో మెజారిటీ యెవరి పేరు నామోదిస్తే వారినే ప్రతిపక్ష సభ్యులందరూ కౌన్సిల్లో ఒక్కత్రాటిపై వుండి అధికారపక్షాన్ని ఓడించాలని ప్రతిపక్షం ఐక్యత స్థిరీకరించుకోడం కోసం ఒక ప్రాతిపదిక సూత్రంగా ప్రతిపక్ష సభ్యులంగీకరించారు

మొదటినుండి నిలకడగా ప్రతిపక్షములోవుండిన 11 గురు గ్రూపువారిలోని శ్రీ సాంబమూర్తి సోదరయాజులుగారు వుండాలని ప్రతిపక్షుల అంతరంగిక సమావేశంలో కోరారనీ, 2 నెలల క్రితంనుండి మాత్రమే ప్రతిపక్షంలోకి నడచిన శ్రీ తిరయ్యల రామశర్మగారి గ్రూపులోని శ్రీ సైలాస పైడితల్లినాయుడుగారిపేరును ఉపాధ్యక్షపదవికి సూచించాలని ఆ అయిదుగురి గ్రూపు పట్టుబట్టిందనీ, అవిశ్వాస తీర్మానం నాటికి ప్రతిపక్షంలోకి నడిచిన శ్రీ టి. యస్. ఎస్. రాజుగారి 10 మంది గ్రూపు శ్రీ టి. యస్. యస్. రాజుగారిని సూచించిందనీ తెలుస్తోంది కొత్తగా ప్రతిపక్షంలోకి చేరిన యీ గ్రూపును స్థిరంగా ప్రతిపక్షంలో ఆస్టీ ఫెట్టుకోడానికి యెంతమేరకు యెవిధమైన త్యాగం చెయ్యాలన్నది మొదటినుండీ ప్రతిపక్షంలో వుండిన 11 గురు గ్రూపుకి నిన్ననంతా సమస్యగా వుండి చివరకు నిన్న రాత్రికి తాము సూచించిన పేరును మానుకోనడం, యీగ్రూపు సూచనను కాదంటే ఆ గ్రూపే అధికారపక్షంలో కలిసిపోయే పోటా పోటీ సమయంలో యెక్కువ మందిని తమతో వుంచుకుందామనే యత్నంతో టి యస్. యస్. రాజుగారిని అంగీకరించడం, దీనితో శ్రీ టి. రామశర్మగారి గ్రూపు ప్రతిపక్ష సమావేశం నుండి వాకౌటు చేయడం - ఇవన్నీ నిన్న జరిగిన విశేషాలు.

ఇదిలా వుండగా, అధికారపక్షం మంతనాలు, ప్రతిపక్షంలోకి కొత్తగా చేరిన రెండు గ్రూపులలో యేదో ఒక దానినైనా తమలోకి లాగుకొందామన్నలక్ష్యంతో సాగాయి. ఆ ప్రయత్నాలలో భాగంగానే యీ రెండు గ్రూపులవారికీ కూడా ప్రతిపక్షం తరఫున వారిలో యెవరి పేరును ప్రతిపాదింప జేసుకొన్నా రయితే ఆమోదకరంగానే వుంటుందని ఆశ జూపినట్లుగా తెలుస్తోంది. ఆవిధంగా రుచి కష్టపడినవారినే వైస్ చైర్మన్‌గా చేసుకొని, ప్రతిపక్షాన్ని చీలదీసి, అవిశ్వాసతీర్మానం నెగ్గకుండా జేసి, భానోజీరావుగారే చైర్మన్‌గా కొనసాగి, ప్రతిపక్షానికి నికరంగా ఏవిజయమూ లేకుండాచేద్దామని వారి యెత్తుగడ. అందుకనే ప్రతిపక్షంలోని 21 మంది శ్రీటి. ఎస్.ఎస్. రాజుగారిని సూచిస్తారని తెలియగానే కడకు జయించలేనిపోటీ ప్రతిపాదనను తాము చేసి తత్ఫలితంగా తమ అనుయాయులలో నిస్పృహ కొనితెచ్చుకొని, ప్రతిపక్షంలోనుండి యింకా యేమైనా రాలి అండ రాకుండా జేసుకొనే వైఖరితో 24 వ తేదీన చైర్మన్‌పై అవిశ్వాసం విషయం వచ్చే కౌన్సిల్ సమావేశంలో మరితఅభాసు పాలయేకన్నా, యెంతో ముందుచూపుతో ఏకగ్రీవంగాఎన్నికజరిపించడానికి నిశ్చయించుకొన్నట్లు తెలియవస్తోంది. చైర్మన్ పక్షం యిలాగ వ్యవహరిస్తుందని ప్రతిపక్షంలో ఈ రోజుకి వున్నవారికి అనుకోనివిషయం కావడంవల్ల ఆశ్చర్యంగా కన్పడింది.

ఇక వైస్ చైర్మన్‌గా ఎన్నికైన టి. యస్. యస్. రాజుగారికి భానోజీరావుగారు తాను నామకః చైర్మన్‌గా వుండి కిరీటం లేని చైర్మన్‌గా వుంటేట్లు అధికారాలు డెలిగేటుచేస్తానే ఆశతో తెలిపించి ఆ గ్రూపు 10 మందిని కూడా 24 వ తేదీనాటికి తమలోకి లాగుకొని అవిశ్వాస తీర్మానాన్ని ఓడించుతారనే అనుమానం, అలాగ జరగకుండా నిలకడగా ప్రతిపక్షంతోనే నిలవడం శ్రీ టి.ఎస్.ఎస్. రాజుగారిగ్రూపు నిజాయితీదైనదే ఆధారపడి వుంటుందన్న అభిప్రాయం ఇక్కడ మునిసిపల్ వ్యవహారాల పరిశీలకులలో వుంది.

ఏదిజరగడానికి ఎన్నిపాట్లు ఎన్నివ అవకాశాలున్నాయన్నది చేజారుపోయేదంతో యీనాటి పరిస్థితిలో వైస్ చైర్మన్ ఎన్నికకన్నా చైర్మన్‌పై అవిశ్వాసం విషయమే గడ్డు సమస్యగా తయారయిందని, ముందున్న ముసళ్ళపండగకు చేచిమాడడమే మార్గమని భావించబడుతోంది

(వి. వి)

ఉత్తర సరిహద్దు మహాసభ సన్నాహాలు

ఒంగోలు, మార్చి 10

ఉత్తర సరిహద్దు మహాసభను నిర్వహించుటకు సన్నాహాలు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి ప్రకాశం జిల్లాలో సమావేశం నిర్వహించుటకు ఏర్పాటు చేయబడుతుంది శ్రీ సి. వామనమూర్తి ఎం. ఎల్. ఎ. గారు అధ్యక్షత వహిస్తారు.

గంగనపల్లెలో అగ్ని ప్రమాదం

కడప, మార్చి 10

కడప తాలూకా గంగనపల్లెలో ఈనెల 3 వ తేదీన 50 యిళ్ళు కాలిపోయాయి. దాదాపు ఇరవై వేలరూపాయల విలువగల ఆస్తినష్టమైంది. 27 పుట్ల ధాన్యం, 3 వేల రూపాయల నోట్లు, ఇతర పాత్ర సామాగ్రి కాలిపోయింది. సంవత్సరం వైబడిన ఒక పనిబడ్డ మంటలలో కాలిపోయాడు. లతీఫ్ అను ఒక యువకునికి ఒళ్ళు కాలింది.

ఇంట్లు కాలిపోయిన వారందరూ రడక, ముస్లిం నిరుపేదలు వీరు దీనావస్థలో వున్నారు. వీరికి తగు సహాయం అందజేయాలని తాలూకా కమ్యూనిస్టుకమిటీ తరఫున తహశీల్దారుకు విజ్ఞప్తిచేయబడింది. తక్షణమే తగు సహాయం చేస్తానని తహశీల్దారు మాట ఇచ్చారు

టన్నున్నర శ్రీగంధం కలప స్వాధీనం

రామకుప్పం, మార్చి 10

చిత్తూరుజిల్లా పలమనేరుతాలూకా రామకుప్పంఫిర్కా లింగాపురంవద్ద రాత్రిపూట దొంగతనంగా చేరవేస్తున్న టన్నున్నర శ్రీగంధం కలపను అటవీశాఖ అధికారులు స్వాధీనపరచుకొన్నారు. ఈ సందర్భంలో నలుగురిని అరెస్టుచేసి జామీనుపై వదిలారు. మరోముగ్గురు పరారీలో వున్నట్లు అధికారులు తెలియజేశారు.

మరణ సూచన

స్వార్థలోభాదులకు లోనై అమలు జరపాలని కోరుతూ నెల్లూరుజిల్లా కావలి మదనమోహన కమ్యూనిస్టుపార్టీశాఖ వారు 200 మంది సంతకాలతో మహాజరుపై సంతకాలు సేకరించి రెవెన్యూ మంత్రికి పంపించారు.

పోర్ - ప్రూఫ్
లేడీస్ రిస్ట్
పౌరెట్ వాచి
రు 12/-
మాత్రమే
ఇతర వివరాలకు, మైసూరులో గత త్రైమాసిక ఉపకార్యదర్శులు వ్రాయండి
INDO-SWISS CORPORATION,
229, Masjid Bunder Road,
Bombay - 2

శులేఖా
పెన్
సంతృప్తి నిచ్చును
SULEKHA
SOLD EVERYWHERE
సోల్ డిస్ట్రిబ్యూటర్లు
పెన్ మెన్స్
ఇండస్ట్రియల్ సర్వీసెస్,
కాండివ్లి, బొంబాయి-3, యస్. బి.
లోకల్ సేల్సు
10, షామ్ సెట్ వీధి, బొంబాయి.

భూలహారిణి
పరిడాదుభూలలకు
లేక
కడుపునొప్పులకు
(Gastric & Duodenal Ulcers
రాజమండ్రి 12 13 తేదీలలో నాగవరపు బుజ్జి అప్పయిగారి సత్రం.
విరకాలయిగా ప్రసిద్ధిగాంచిన ఔషధ రాజము ఇట్టి భూలహారిణి కనిపెట్టినటువంటియు, కడుపు నొప్పులకు స్పెషలిస్టు అయిన డాక్టరు వి సుబ్రహ్మణ్యంగారు 1958 మార్చి నెలలో యీ క్రిందివిధముగా మకాము చేసెదరు
ఏలూరు 14 వ తేదీ కేసరిబిల్లి అంజనేయులుగారి సత్రం.
బెజవాడ 15, 16 తేదీలలో మాడరన్ కేఫ్ గవర్నర్‌పేట
గుంటూరు 17 వ తేదీ ఉడిపి శ్రీకృష్ణ లంచ్‌హోమ్, స్టేషనురోడ్డు.
తెనాలి : 18, 19 తేదీలలో కన్యకా పరమేశ్వరి సత్రం
చీరాల . 20 వ తేదీ మద్దు సీతమ్మగారి హౌస్, కొట్లపబజార్.
ఉ 9గం మొదలు 12గం వరకు మ 3 గం. మొదలు 6 గం వరకు సంప్రదించవచ్చును.
గమనిక వైద్యుల్‌గారిని ప్రతి నెలా 15 వ తేదీన విజయవాడ మోడరన్ కేఫ్‌లోసంప్రదించి వచ్చును

వెలువడింది - పునర్ముద్రణ :
భారత దేశం
యస్. ఏ. డాంగే
360 పేజీలు రు 2-50
(పోస్టేజి అదనం)
ప్రతులకు
విశాలాంధ్ర ప్రచురణాలయం
బకింగ్‌హాంపేట :: విజయవాడ - 2
పీపుల్సు బుక్ హౌస్
హైద్రాబాదు

చిట్ టెండరు నోటీసు

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు : ఆంధ్రప్రదేశ్

యీ క్రింద సుదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు కె. 2 కాంట్రాక్టు ఫారములో శ్రీ విజయవాడ సర్కిలు సూపరింటెండింగు యింజనీరువారిచే వారి ఆఫీసులో ది 2-4-1958 వ తేదీ సాయంత్రము 4 గం॥ ల వరకు తీసికొనబడును. టెండరు డాక్యుమెంట్లకొరకు దరఖాస్తుకు ఆఖరుతేది 28-3-1958 మిగత వివరములకు శ్రీ సూపరింటెండింగు యింజనీరుగారికి దరఖాస్తు పెట్టుకొనవలెను.

పనిపేరు ;	టెండరు డాక్యుమెంట్లు ఖరీదు	ప్రథమ ధరావతు	అదనపు ధరావతు
ఎడమ వైపు			
1. బుడమేరునదికి మై॥% to 2/0 వరకు వరదకట్ట పోయూటకు	రు 2 06	రు. 1500/-	రు. 1500/-
2. డిటో 2/0 to 4/0	రు. 2.06	రు. 1500/-	రు. 1500/-
3. డిటో 4/0 to 6/0	రు 2.06	రు. 1500/-	రు. 1500/-
4. డిటో 6/0 to 8/0	రు 2.06	రు. 1500/-	రు. 1500/-
5. డిటో 8/0 to10/0	రు. 2.06	రు. 1500/-	రు. 1500/-
6. డిటో 10/0 to12/0	రు. 2 06	రు. 1500/-	రు. 1500/-
7. డిటో 12/0 to13/0	రు 2 06	రు. 800/-	రు. 800/-
కుడి వైపు			
1 బుడమేరునదికి మై॥% to 2/0 వరకు వరదకట్ట పోయుటకు	రు. 2 06	రు. 1500/-	రు. 1500/-
2. డిటో 2/0 to 4/0	రు. 2.06	రు 1500/-	రు. 1500/-
3. డిటో 4/0 to 6/0	రు. 2.06	రు. 1500/-	రు 1500/-
4. డిటో 6/0 to 8/0	రు 2.06	రు. 1500/-	రు. 1500/-
5. డిటో 8/0 to 10/0	రు. 2 06	రు. 1500/-	రు 1500/-
6. డిటో 10/0 to 12/0	రు. 2.06	రు 1500/-	రు 1500/-
7. డిటో 12/0 to 13/0	రు. 2 06	రు 800/-	రు. 800/-

(సం.) సి. కృష్ణారెడ్డి.
సూపరింటెండింగు యింజనీరు, విజయవాడ సర్కిలు
/ అసలుకు సరియైన కాపీ /

పులివెందులలో పార్టీనిధి వసూళ్లు

పులివెందుల, మార్చి 10

కడపజిల్లా పులివెందుల పట్టణ కమ్యూనిస్టుకమిటీ సమావేశం ఈ నెల 4 వ తేదీన జరిగింది. తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కె. దస్తగిరిగారు సమావేశంలో మాట్లాడారు.

సమావేశానికి హాజరైన సభ్యులు పార్టీనిధికిగాను రు 100 లు విరాళమిచ్చారు. ఇప్పటికి, పార్టీ సభ్యుల నుండి, పట్టణ ప్రజలనుండి రు 200 లు వసూలయినాయి.

పెండ్లి కానుక

కాజ, మార్చి 10

దివితాలూకా కాజ గ్రామంలో శ్రీ వక్కలగడ్డ లక్ష్మయ్య, శేషమ్మ గార్ల వివాహసందర్భంలో కమ్యూనిస్టు పార్టీకి వంద రూపాయలు విరాళమిచ్చారు


1936 వయస్సు 20 ఏళ్లే అయినా ధృఢ, ఉద్యోగం, హెర్క్యులిస్ సైకిల్ వుండుటంచేత ఆ పట్టణంలో తన అధ్యక్షపదవినే గర్వం గంగాధరావు వుండేది యిటీవలి ఇంకా తప్పకపోయింది

నేడు ప్రపంచం ఎంతగా మారింది అనేక ఏళ్ల గంగాధరావు పట్టణంలో తిరిగి వెళ్లుతూ వచ్చిన నడ్డరమైన పాత హెర్క్యులిస్ బట్టలు 20 ఏళ్ల గం ఆయన మనుమడు కాలేజి చదువు రోజూ తిరుగుతున్నాడు
హెర్క్యులిస్

నిజానికి సైకిల్‌కంటె ఎక్కువైనది; అది జీవిత భాగస్వామి
హెర్క్యులిస్ యజమానులు అనగా అది జీవితాంతం వుండుంది అయిన చెమటబట్టి దాదాపు 50 సంవత్సరాలుగా మేలురకం సైకిళ్ల ఉత్పత్తిలో అనుభవం గడించినవారు నమ్మదగినవారు నిరూపితమైన ఈ హెర్క్యులిస్ స్టైల్ ఇప్పుడు టి వి సైకిళ్ళపై అత్యధునాతనమైన ఫ్యాక్టరీలో తయారు చేయబడుతున్నది దాని అందం, మెరుగు, అతి తేలికగానే దానిని త్రొక్కడానికి దీలుండడం మీరు తప్పక మెచ్చుకుంటారు మీ కగుపడినవాటిలో హెర్క్యులిస్ ఒకటి మైనదైనది అయినా దాని ధర అంతే
మీ సైకిల్ మీకు పెట్టుబడి. హెర్క్యులిస్ మీకు ఖర్చు చేసే డబ్బుకు పూర్తి విలువనిస్తుంది
TC 53 ఇండియాలో తయారైనవారు టి. వి. సైకిళ్ళు అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మద్రాసు.

ప్రతిపక్షాల ఆందోళనకు మంత్రులు తలొగ్గక తప్పదు

రెవెన్యూ పద్దుపై శ్రీ మూర్వాసుల సుబ్బారావుగారి ప్రసంగం

['విశాలాంధ్ర' విలేఖరి]

హైద్రాబాదు, మార్చి 10

పదిమందికి పంచిపెట్టడానికి భూమి బోగందా అని ఆడిగినవారే భూసంస్కరణలకు తెస్తామంటున్నారంటే ప్రతిపక్షాల ఆందోళన కొంతైనా పనిచేసిందని చెప్పాలి అని పి. డి. ఎఫ్. కమ్యూనిస్టు పక్ష సభ్యుడు శ్రీ మూర్వాసుల సుబ్బారావు గారు నేడు ఆంధ్ర శాసనసభలో రెవెన్యూ పద్దుపై చర్చ సందర్భంలో చెప్పారు.

కాని బంజరుభూములను రైతులకు పంచుతారని రెవెన్యూమంత్రి స్పష్టముగా చెప్పకపోవడం లోపమే అన్నారు.

రెవెన్యూమంత్రి: ఈ విషయాన్ని పార్టీ నాయకులను సంప్రదించి నిబంధనలు రూపొందిస్తామని చెప్పాను కదండీ!

శ్రీ సుబ్బారావుగారు తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇలా అన్నారు: తెలంగాణాభూమిపట్టంలోని 47వ సెక్షన్ క్రింద భూమి బదిలీల విషయాన్ని ఏమిచేయాలనేది ఆలోచిస్తామని అన్నారు. చట్టానికి వ్యతిరేకంగా భూమి బదిలీలు జరుగుతూ వుంటే ప్రభుత్వం ఇన్నాళ్ళు ఊరికే ఎందుకుంది? ఇన్నాళ్లే తరువాత చర్య తీసుకుంటే మళ్ళా కొన్ని చిక్కులు వస్తాయి.

శ్రీ కృష్ణప్పనాయుడుత్వాన వైనా వెళ్ళి వచ్చిన కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు అక్కడి సహకార వ్యవసాయ విధానాన్ని ఎంతో మెచ్చుకొన్నారు. కాని, మంత్రి తిమ్మారెడ్డిగారి కిది గిట్టినట్లులేదు. మరి కళా వెంకట్రావు గారు ఈ విషయమై ఏమిచేస్తారోనని చూశాం.

భూసంస్కరణలను గురించి మంత్రివర్గంలో అభిప్రాయభేదాలున్నాయని తెలుస్తున్నది. కర్నూలులో మాట్లాడుతూ గరిష్టపరిమితి ఎనిమిది వందల ఎకరాలుండాలని శ్రీ గోపాల రెడ్డిగారు అన్నట్లు నాకుగుర్తు. ఇలవ ఆదాయాలపై పరిమితి లేదు కాబట్టి భూమ్యాదాయాలపై పరిమితి వద్దంటున్నారని కళా వెంకటరావుగారే అన్నారు

చిన్నభార్య రాజుగారి తెల్ల వెంట్రుకలు పీకివేస్తే పెద్దభార్య నల్ల వెంట్రుకలు పీకేసినట్లు. ఇద్దరు భార్యలమధ్య రాజుగారికి బట్టతల మిగిలింది. మీ కొట్లాటలమధ్య ప్రజలకు మిగిలిందితే నేమో నని నాకు భయమౌతుంది.

గ్రామోద్యోగులకు మీరిచ్చే జీతం బస్తాధాన్యం కొనడానికి కూడా చాలదు. వారెలా పనిచేయాలి? మీ దుబారాలు తగ్గించుకొంటే వారి జీతాలు పెంచవచ్చును.

జమీందారీ గ్రామాల్లో నీటి సదుపాయాలు ఇదివరకటికంటె అధ్వాన్నమయ్యాయి. గ్రామోద్యోగులకు జీతాలు పెంచాలంటే ఇతర ఖర్చులు తగ్గించుకోండి. సాధ్యమౌతుంది

శ్రీ కళా వెంకటరావు: మీ ప్లీడర్ల ఫీజు తగ్గించుకొంటారా?

శ్రీ సుబ్బారావు: నేను ఫీజు ఫనుల వద్దనే పుచ్చుకొంటున్నాను. గ్రద్దలనుకొట్టి కాకులకు వేస్తున్నాను.

తర్వాత శ్రీ నాగిసేని వంకయ్యగారు (కాం) మైనరు ఇరిగేషన్లను వ్యవసాయశాఖలో లేక పి. డబ్ల్యు. డి. శాఖలో అప్పచెప్పాలన్నారు.

శ్రీ రాజేశ్వరరావుగారు (కాం.) తెలంగాణాలో గ్రామోద్యోగుల జీతభత్యాలను పెంచాలని కోరారు. వతన్ దార్ విధానాన్ని రద్దుచేయాలని సూచించారు. తెలంగాణాలో రెవెన్యూజిల్లాల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు.

శ్రీ మతి లక్ష్మీకాంతమ్మగారు (కాం.) గ్రామాలలో భూ సర్వేల ఒత్తిడిమూలంగా పేదప్రజలు తమ ఓటుహక్కును వదిలివేసారని ఏడుస్తూ, లేకపోతున్నారు. అందుకని వెంటనే భూసంస్కరణలను అమలు పరచాలని ఆమె వాదించారు. భమ్మిడిపల్లిలో పంచడానికి మిగిలినభూమి ఎక్కువగా లేకపోయినా భూసంస్కరణల అమలువల్ల అక్కడి ప్రజలకు మేలు కలిగిందన్నారు.

ఈ పద్దుపై చర్చ రేపుకూడా కొనసాగుతుంది.

అంతకుముందు సోషలిస్టుసభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు మాట్లాడుతూ రెవెన్యూశాఖను నిర్దుష్టం ఆశాఖ నిర్వహణను, అది నిర్వహిస్తున్న వివిధ బాధ్యతలను ఇతరశాఖలకు అప్పచెప్పవచ్చునన్నారు. ఈ దాహరణకు సర్వే సెటిల్‌మెంటు వ్యవసాయ శాఖకు అప్పచెప్పవచ్చునని, మైనర్ ఇరిగేషన్‌ను పి. డబ్ల్యు. డి. శాఖకు యివ్వవచ్చునని అన్నారు. భూమి శిస్తు వసూలు గ్రామపంచాయితీలకు ఇవ్వవచ్చునని జిల్లా స్థాయిలో జిల్లా కౌన్సిళ్లకు పరిపాలన బాధ్యత అప్పచెప్పి సిబ్బందిని ఆ కౌన్సిళ్లకు లోబడి పనిచేసే ఎక్జిక్యూటివ్ ఆఫీసర్లుగా మార్చాలని అన్నారు.

"రెవెన్యూమంత్రి ధరావలం తాలూకా గ్రామోద్యోగుల కోర్కెలను సానుభూతితో ఆలోచించి వారి జీతాలను హెచ్చిస్తామని హామీ యిస్తే బాగుంటుంది. బెదిరింపులకు దిగరాదు. తక్కాసీ అప్పులపై వడ్డీ వసూలుచేసే ఆచారం రద్దుకావాలి. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో నీటివనరుల క్రింద భూములలో పంటలుపోతే నీటి తీరువాను మాత్రమే రద్దుచేస్తున్నారు. అసలు పన్నుకూడా రద్దుచేయడం శ్రేయస్కరం" అన్నారు.

ముడిఫిల్ము ఫ్యాక్టరీ

తూర్పుజర్మనీతో చర్చలు జరుపుతున్నట్లు లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 10

ముడిఫిల్ము ఉత్పత్తి చేసే కర్మాగారాన్ని భారతదేశంలో నెలకొల్పేందుకు తూర్పు జర్మనీకి చెందిన ఆగ్ఫా కంపెనీతో కేంద్ర ప్రభుత్వం సంప్రతింపులు సాగిస్తున్నదని ఈనేల లోక్‌సభ ప్రశ్నోత్తర సమయంలో వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి శ్రీ సతీశ్‌చంద్ర వెల్లడించారు.

ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి 7½ కోట్లు ఖర్చు కాగలదని ఆయన చెప్పారు. ప్రస్తుతం భారతదేశంలో సాలీనా 30 కోట్ల అడుగుల ముడి ఫిల్ము వాడుతున్నారనీ, 1960-'61 నాటికి ఇది 40 కోట్ల అడుగులకు పెరగవచ్చునని ఆయన వివరించారు.

ఈ ఫ్యాక్టరీని ఉదకమండలంలో స్థాపిస్తే బాగుంటుందని తూర్పుజర్మన్ నిపుణులు సలహా యిచ్చారని ఆయన తెలిపారు. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందన్నారు.

'ప్రధాన రాజకీయ పార్టీలతో చర్చించాలి'

సోకర్నో, హట్టాలకు ముస్లిం పండితులపార్టీ విజ్ఞప్తి

జకార్తా, మార్చి 10

ప్రస్తుతం ఇండోనేషియాలో ఏర్పడిన పరిస్థితిని గురించి చర్చించే నిమిత్తం దేశంలోని నాలుగు ప్రధాన రాజకీయ పక్షాలయిన నేషనిస్టుపార్టీ, మస్జూమీ, ముస్లిం పండితులపార్టీ, కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధులను సమావేశపర్చవలసినదని అధ్యక్షుడు సోకర్నోను, మాజీ ఉపాధ్యక్షుడు డాక్టరు హట్టాను కోరుతూ ముస్లిం పండితుల పార్టీ కేంద్ర కార్యవర్గం మొన్న తీర్మానించింది.

ఈ నాలుగు ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నేటి రాజకీయ పరిస్థితిని చర్చించి, వివిధ సమస్యలకు పరిష్కారమార్గాలు పదకాలని కూడా ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

జుపాందా ప్రభుత్వాన్ని పూర్తిగా బలపర్చాలనీ, సైనిక తిరుగుబాటు దారులపై గట్టిచర్యలు తీసుకోవాలనీ ముస్లిం పండితులపార్టీ కేంద్ర కార్యవర్గం తీర్మానించింది.

'భూస్వాములప్రతినిధులమని గర్వంగా చెప్పుకొంటున్నాం'

శాసనసభలో తిమ్మారెడ్డిగారి ప్రకటన

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాద్, మార్చి 10

అధికార స్థానాల్లో కూచున్న తాము భూస్వాముల ప్రతినిధులమని చెప్పుకోడానికి గర్వపడతామని వ్యవసాయ శాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు నేడు వ్యవసాయశాఖ పద్దుపై జరిగిన చర్చకు సమాధానం యిస్తూ అన్నారు.

భూస్వాములు పట్టణాలకు వచ్చినప్పుడు దర్జాగా బట్టలు ధరించి, గడియారాలు పెట్టుకున్నప్పటికీ ఇళ్ల దగ్గర చాలానాశిరకం తిండి తింటారని అన్నారు. వారికి ఈనాడు ఎన్నో చిక్కులు ఏర్పడ్డాయని అన్నారు. భూస్వాముల ప్రతినిధులమనిపించుకోడానికి మేముసిగ్గుపడ నవసరం లేదన్నారు. ఈనాడు గ్రామాలలోని పేదలు బాధలు పడుతున్నారంటే తక్కువజీతాలవల్లకాదని, సంవత్సరం పొడుగునా పనిఉండక పోవడమేనని అన్నారు.

ధరలు తప్పకుండా పెరగవలసిందేనని శ్రీ తిమ్మారెడ్డిగారు గట్టిగా సమర్థించుతూ ఇలా అన్నారు: "ధరలు పెరిగిపోతున్నాయని ప్రతిపక్షాలు ఒకటే గొడవ చేస్తున్నాయి. ధరలు తగ్గినప్పుడు వీరు ఏమి చేశారు?"

"ధరలు పెరిగితేనే పల్లెటూళ్ళలోని రైతాంగం, ప్రజలు సంపన్నులౌతారు.

శ్రీ పుత్సల సత్యనారాయణ: పరిమితిలేకుండా పెరగాలా?

మంత్రి: కనిష్ట, గరిష్ట ధరలు ఉన్నాయి. కొందరు ఎగుమతి, దిగుమతి వర్తకులు ఆలోచనా రహితమైన పనులు చేస్తున్నారు. ప్రభుత్వంపై తమ ప్రభావాన్ని కూడా కల్గించుతున్నారు.

శ్రీ పుత్సల సత్యనారాయణ: అయితే వర్తకాన్ని ప్రభుత్వం ఎందుకు స్వాధీనం చేసుకోకూడదు.

మంత్రి: ఆపని ప్రారంభం చేశాము.

ఆహార ధరలు పెరిగితే వస్త్రాల కొనుగోలు మందగించి సరకు నిల్వపడిపోతోందన్న రిజర్వు బ్యాంకు రిపోర్టును శ్రీపుత్సల సత్యనారాయణగారు ఉదహరించారు. దానిపై శ్రీ తిమ్మారెడ్డిగారు మాట్లాడుతూ వస్త్రాలు నిల్వ పడిపోయాయంటే ఎగుమతి సౌకర్యాలు పరిమితంగా ఉండడమే కారణమన్నారు. "పేద ప్రజలు తమ ఆదాయాల్లో ఎక్కువభాగం ఆహార ధాన్యాలు కొనడానికి ఖర్చుపెట్టడంవలన బట్టలు కొనలేకపోతున్నారని శ్రీ కనుంగో పార్లమెంటులో అన్నారు. అది ఆయన స్వంతఅభిప్రాయం" అన్నారు.

"పేదవైనా గ్రామోద్యోగాలాలని, విద్యుత్తు కావాలని ఎవరైనా అడిగితే దానివలన ప్రతిఫలం ఏమి వస్తుంది అని సాధారణంగా ప్రశ్నిస్తూ ఉంటారు. ప్రతిఫలం లేకపోయినా సరే ఇటువంటి పనులు అయలు జరపాలి" అన్నారు.

పరుగణాభివృద్ధి, మత్స్య పరిశ్రమాభివృద్ధి సభ్యులు అనేక సూచనలు చేశారని అందుకు అభినందనాలని అన్నారు. రు. 11,8,87,500 డిమాండ్లను సభవారు ఆమోదించారు.

బంజరు భూముల విషయంలో ప్రభుత్వ విధానాన్ని విమర్శించుతూ శ్రీ ఎమ్. నాగిరెడ్డి, శ్రీ నేదుమల్లి, శ్రీ శంకరయ్యగార్లు ప్రతిపాదించిన కోత తీర్మానం, ప్రభుత్వ ధరల విధానాన్ని విమర్శిస్తూ శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు ప్రతిపాదించిన కోత తీర్మానం, ఇంకా మరికొన్ని కోత తీర్మానాలు వీగిపోయాయి.

అంతకుముందు బిల్లుపై జరిగిన చర్చలో శ్రీ బి. రామకృష్ణంరాజుగారు మాట్లాడుతూ వన మహోత్సవాలకు డబ్బు ఖర్చుపెట్టే బదులు అటవీ సంరక్షణకు ఆ డబ్బు వినియోగించడం మంచిదన్నారు. అటవీ కళాశాల నొకదానిని స్థాపించాలన్నారు.

శ్రీ దొడ్డా నరసయ్య (పి. డి. ఎఫ్ - కమ్యూనిస్టు) మాట్లాడుతూ కాంగ్రెసుసభ్యులు ఒకవైపున రైతులపై పన్నుప్రతిపాదనలను సమర్థిస్తూ రెండవవైపు రైతుల కష్టాలను, యిబ్బందులను ఏకరువు పెట్టడం చాలా విచిత్రమైన విషయమన్నారు.

శ్రీ ఎమ్. నాగయ్య (కాం) రైతులను గట్టిగా సమర్థించినందుకు మంత్రిని అభినందించారు. అనాసపండ్లకోసం మంత్రి పిలిప్పైన్లకు వెళ్లనవసరం లేదనీ, విశాఖపట్నం జిల్లా సింహాచలం ప్రాంతాల్లో అనాసరకాన్ని అభివృద్ధిచేస్తే చాలన్నారు.

శ్రీ కె. ఓబులరెడ్డి (కాం) మాట్లాడుతూ శ్రీ తిమ్మారెడ్డిగారిని విమర్శించిన వారందరినీ దుయ్యబట్టారు. అటువంటి వారందరూ రాజకీయస్వార్థంతో మాట్లాడుతున్నారని అన్నారు. వాణిజ్య పంటల విషయంలో ఇంకా సాహసోపేతమైన విధానం అవలంబించాలన్నారు. వీటిధరలు చాల పడిపోయి రైతాంగం చాలా నష్టపడిందన్నారు.

శ్రీ పుత్సల సత్యనారాయణ (పి. డి. ఎఫ్. - కమ్యూ) ప్రతిపక్షం తరఫున చర్చను ముగించుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినధరలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తోందనీ, అయితే రేట్లు ఎంత ఉండవలసిందీ చెప్పడంలేదనీ అన్నారు. కడకు స్వపక్షీయులుకూడా ప్రభుత్వ ధరల విధానాన్ని సమర్థించడం లేదని అన్నారు. ఇతర దేశాల్లో ఇతర సరకుల ధరలకుబట్టి మొత్తం ధరల విధానం ఉంటుందనీ, కాని మన దేశంలో ధాన్యం ధరలను బట్టే అంతా ఉంటుందనీ అన్నారు.

విజయవాడలో పశుప్రదర్శనం

విజయవాడ, మార్చి 11

ఈ నెల 22 నుండి 25 వరకు విజయవాడలో పశువుల ఆస్పత్రికి ఎదురుగా నున్న ఆవరణలో ఆంధ్రప్రదేశ్ పశు ప్రదర్శన జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు.

కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ యం. వి. కృష్ణప్ప ప్రదర్శనాలను ప్రారంభించుటకు అంగీకరించారని ప్రదర్శన కమిటీవారు తెలియజేయుచున్నారు.

లేబరు పార్టీ డిమాండు

లండన్, మార్చి 10

బ్రిటిష్‌ప్రభుత్వం అణు, హైడ్రోజన్ ఆయుధాల పాటవపరీక్షలను వెంటనే మానుకోవాలనీ, బ్రిటిష్ స్థావరాల్లోని విదేశీ చాంబర్ విమానాలకు హైడ్రోజన్ బాంబులతో గస్తీతిరిగే అనుమతిని రద్దుచేయాలనీ ఈనేల కామన్సుసభలో లేబరుపార్టీవారు డిమాండు చేశారు.

ఎద్దు, బండి చోరీ

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా గోసవీడు గ్రామంలో 7-3-58 తేదీ రాత్రి నేరెళ్ళ వెంకటసుబ్బయ్యగారి తాలూకు ఎద్దు, ప్రొద్దుటూరి కోటయ్యగారి తాలూకు బండి ఎవరో అపహరించినారు. ఎల్లఎద్దు, పల్లతల, నిలువుకొమ్ములు, మూపురం మీద గజ్జగావుండి వెంట్రుకలు ఎదిగినవి. 8 మూళ్ళ నిడివి; 8 సం॥ వయస్సు గలది. బండి పోలుకర్రకు కాడివద్ద 3 ఇనపకట్లు వున్నవి. జాడతెలిసిన వారు పై అడ్రసుకు తెలుపప్రార్థన.



'ఆర్థిక స్వాతంత్ర్య పోరాటం విరమించే సమస్య లేదు'

భారత వాణిజ్యమండలి విమర్శలకు కోర్కెలకు ప్రధాని నెహ్రూ సమాధానం

న్యూఢిల్లీ, మార్చి 10

భారతదేశ ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు సాగుతున్న పోరాటాన్ని ఎట్టి పరిస్థితులలోను విరమించేది లేదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ భారత వాణిజ్యమండలి వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

దేశంలోని ప్రముఖ వాణిజ్య, పారిశ్రామికవేత్తలంతా ఈసమావేశంలో పాల్గొన్నారు.

(ఈ వార్తలో తొలిభాగం నిన్ననే ఇచ్చాము సం॥)

ప్రధాని నెహ్రూ తన ప్రసంగంలో ఇలా అన్నారు:

అన్ని విషయాలపైన ప్రభుత్వానికి సలహాలు యిచ్చే హక్కు వాణిజ్య మండలికి వున్నది. దేశ ఆర్థికవ్యవస్థలో ముఖ్యస్థాన మాక్రమిస్తున్న వ్యక్తులు వాణిజ్యమండలిలో సభ్యులు. అందుచేత వాణిజ్యమండలి వెలిబుచ్చే అభిప్రాయాలను ఏ ప్రభుత్వమైనా జాగ్రత్తగా పరిశీలించవలసిందే. అయితే, వాణిజ్యమండలి ఇచ్చే ప్రతి సలహాను అంగీకరించటమా లేదా అన్నది వేరే విషయం.

తరువాత ప్రధాని నెహ్రూ రెండో పంచవర్ష ప్రణాళికను గట్టిగా సమర్థిస్తూ ప్రసంగించారు. మితిమీరిన ఆశలతో ఈ రెండో ప్రణాళిక తయారుచేశామనటం పూర్తిగా పొరపాటు అని ఆయన అన్నారు. ఆశయాలపట్ల, లక్ష్యాలపట్ల ఆత్మవిశ్వాసం లేకపోతే, అభివృద్ధి సాధించటం దుర్లభమని ఆయన చెప్పారు.

పన్నులభారం

పారిశ్రామికవేత్తలపై పన్నుల భారం హెచ్చుగా వేస్తున్నారన్న విమర్శకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

నేడు ఆడబ్బును ఎక్కడ నుంచి రాబట్టాలి? వున్నవారి వద్దనుంచే గదా? ఈ ప్రాతిపదికను మీరు అంగీకరిస్తే, ఈ ప్రాతిపదికపై మీతో చర్చలు జరపటానికి నేను సిద్ధం.

ఈ ప్రాతిపదికను నేను వదలుకోబోను. దీనిని వదులుకోవటమంటే, నేనింతకాలం సాగిస్తూ వచ్చిన పోరాటాన్ని వదులుకోటమే అవుతుంది.

భారతదేశ ఆర్థిక స్వేచ్ఛకోసం, అభివృద్ధికోసం సాగిస్తున్న పోరాటాన్ని నేను విరమించబోను. ఇది మనలో రాజకీయ స్వాతంత్ర్యంకోసం సాగించిన పోరాటంలాన్ని నేనన్నదు మనస్సులో విడిచిపెట్టనేను.

పదిసంవత్సరాలుగా నేను ప్రధాన మంత్రి పదవిని నిర్వహిస్తున్నాను. ఏలాంటి ప్రధానమంత్రిగా వుండటమే ముఖ్యమైతే, ఆ పదవినుంచి నేను ఎంతత్వరగా వైదొలగితే అంతమంచిది. భారతదేశ ఆర్థికాభివృద్ధి, ఆర్థిక స్వేచ్ఛకు, భారత ప్రజల శ్రేయస్సుకు పాటుపడటం నా జీవిత ధ్యేయం. నిజానికి భారతదేశంలోని ప్రతివాని జీవిత ధ్యేయం ఇదే కావాలి. అందుచేత మీరు కూడా భారతదేశాభివృద్ధి సాధనలో తోడ్పడాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

విదేశ ద్రవ్యమారకం విషయంలో లోగడ ఘోరతప్పిదం చేశాం. ఆతప్పు చేసిన దెవరో నాకు తెలియదు. దానికి నేను బాధ్యుణ్ణి కావచ్చు. మనమంతా బాధ్యులం కావచ్చు. ఏది ఏమైనా ఇక ముందెన్నడూ అలాంటి పొరపాటును ప్రభుత్వం చేయబోదని శ్రీ నెహ్రూ చెప్పారు.

భారతదేశ ఆర్థికాభివృద్ధికి సహాయం చేసిన విదేశాలకు శ్రీ నెహ్రూ కృతజ్ఞత తెలిపారు.

విజ్ఞాన భవనంలో జరిగిన భారత వాణిజ్యమండలి సమావేశానికి మంత్రులు, పార్లమెంటు సభ్యులు, విదేశ రాయబారులు, ప్రణాళికసంఘ సభ్యులు హాజరయ్యారు.

జాతీయ సంస్థ స్వభావం

కాంగ్రెసు కోల్పోతున్నదని శ్రీ ధేబర్ హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 10

ఇప్పటిదాకా జాతీయ సంస్థగా వుంటున్న కాంగ్రెసు క్రమంగా ఇప్పుడు ఆ స్వభావాన్ని కోల్పోతున్నదనీ, కాంగ్రెసు వాదులు జాగ్రత్తపడి సరిగా వ్యవహరించకపోతే ప్రజలలో కాంగ్రెసు పలుకుబడి సన్నగిలి పోయే ప్రమాదం వుందని కాంగ్రెసు అధ్యక్షుడు ధేబర్ మొన్న ఇక్కడ జరిగిన కాంగ్రెసు పార్లమెంటుసభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరించినట్లు తెలుస్తోంది. (ఐ. పి. ఏ.)

బెంగాల్ మంత్రి రాజీనామా

కలకత్తా, మార్చి 10

పశ్చిమబెంగాల్ న్యాయమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరాయ్ తన పదవికి రాజీనామా నిచ్చినట్లు రూఢిగా తెలుస్తోంది.

పశ్చిమ బెంగాల్ శాసనసభలో ప్రతిపక్షనాయకుడు శ్రీ జ్యోతిబాసు వేసిన ఒక ప్రశ్నకు స్పీకరు సమాధానమిస్తూ, శ్రీ సిద్ధార్థ శంకర రాయ్ రాజీనామా విషయం తనకేమీ తెలియదని, అయితే ఆయన సమాధానాలు చెప్పవలసిన ప్రశ్నలను శాసనసభలో ఈనేల అడగరాదని మాత్రం ప్రభుత్వ పక్షం తనకు తెల్పిందని చెప్పారు.

షేరు మార్కెట్టులో నెహ్రూ ప్రసంగం తాకిడి

బొంబాయి, మార్చి 10

బొంబాయి షేరుమార్కెట్టులో ధరలు ఈనేళ ఉదయం పెరిగాయి. కాని, ఢిల్లీలో ప్రధాని నెహ్రూ వాణిజ్యమండలి సమావేశంలో పన్నుల విధానాన్ని సమర్థిస్తూ ప్రసంగించటంతో సాయంత్రానికి ఆ ధరలు మళ్ళీ తగ్గిపోయాయి.

ద్రాక్షపళ్ళ ఉత్పత్తిలో డాక్టరు రామకోటేశ్వరరావుగారి నిపుణత్వం

హైద్రాబాద్, మార్చి 10

ముప్పాతిక ఎకరం భూమిలో 20 వేల శేళ్ల ద్రాక్షపండ్లను ఉత్పత్తిచేసినందుకు కృష్ణాజిల్లావాసి డాక్టరు రామకోటేశ్వరరావుగారిని గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ నేడు అభినందించారు. శ్రీ సచార్ నేటి సాయంత్రం ఈ ద్రాక్షతోటను చూశారు. 20 వేల శేళ్లకు డాక్టరు కోటేశ్వరరావుగారు రు. 25 వేలు ఆదాయంపొందారు. (వి. వి.)

తిరిగి షేక్ అబ్దుల్లా అరెస్టు సంభవమా?

శ్రీనగర్, మార్చి 10

కాశ్మీరు మాజీ ప్రధాని షేక్ అబ్దుల్లా సాగిస్తున్న ప్రసంగాలధోరణిని బట్టిచూస్తే, తిరిగి షేక్ అబ్దుల్లాను అరెస్టుచేయక తప్పనిపరిస్థితి ఏర్పడుతున్నట్లు శ్రీనగర్‌లోని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

మోటారు కార్ల ధరలు

పెంచేందుకుప్రభుత్వసమ్మతి

న్యూఢిల్లీ, మార్చి 10

'హిందూస్థాన్' మోటారు కార్ల ధరలను పెంచడానికి ప్రభుత్వం అంగీకరించిందని వాణిజ్య, పరిశ్రమల శాఖలమంత్రి మురార్జీదేశాయ్ నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు. ఉత్పత్తిదారులు ప్రస్తుతం వారిని నష్టానికి అమ్ముతున్నట్లు తేలినందుకుబట్టి ప్రభుత్వం ధరలకు సమ్మతించిందని ఆయన వివరించారు.



పోర్సలును బిడ్డలవలె

కౌగలించుకొని తీసుకొనిపోదుము

ఏ పొర లారీ అయినా సరే, మీ పార్సెళ్లను మోసుకుపోగలదు. కాని, టి. వి. ఎస్. వారివి సురక్షితంగా విరుచుకుపోకుండ నిక్కచ్చిగా చేరవేస్తాయి.

పార్సెళ్లను ఎత్తివేయడంలో ప్రత్యేక శిక్షణ పొంది అరితేరిన మా 2750 మంది ఉద్యోగులు, మీ సామానులను ఉంచడానికి అనువై, 201 కేంద్రాలలో గల మా వేర్‌హౌసులు, మీ పార్సెళ్లను విరుచుకుపోకుండ సరిగా, సురక్షితంగా చేరవేయడానికి, విలాసదార్లకు అప్పచెప్పడంకా కడిందడానికి హామీపడ్డాయి.

మీ పార్సెళ్లను విలంగా దడుపకి బారతంలో ఏ మూలకైనా పక్కా పట్టుగైనా మీకు పంపవచ్చు. అతి వేగవంతమైన, అత్యాధునిక పైకప్పుగల 1003 పైలట్ టి. వి. ఎస్. వాహనాలు ప్రతి రోజూ 15,000 మైళ్ల ప్రయాణం చేస్తున్నాయి.

టి. వి. ఎస్. వాహనాలు పైలెటింగ్ ప్రకారం నడుస్తాయి. అందువల్లనే మీ పార్సెళ్లు చేరవలసిన చోటికి ఎప్పుడు చేరుతాయనే విషయం మీకు ముందుగానే తెలుసుకోగలుగుతారు.

టి. వి. ఎస్. సదరన్ రోడ్‌వేస్ మీ పార్సెళ్లను సురక్షితంగా, సకాలానికి హామీగా చేర్చగల మోటార్ వాహన పారవాణా.

ప్రయాణ మార్గాలు, మార్పులు, ఇతర వివరాలు గల చిత్ర పుస్తకం కావాలని వ్రాసి పొందండి:

సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ - లిమిటెడ్, మదురై

సంపాదకవర్గం: మద్దుకూరి చంద్రశేఖరరావు (అధ్యక్షుడు); కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి - ఎడిటర్, & ప్రింటర్ పబ్లిషర్: విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 2.